ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

ప్రభాత వార్త

మంగళవారం 08, నవంబర్ 2022 16 పేజీలు



# ఓం నమ: శివాయ

## కార్తీక సోమవారం కలిసి రావడంతో మరింత శోభ



ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త : శివునికి ఎంతో ప్రీతిపాత్రమైన కార్తీకమాసం సందర్భంగా ఖమ్మం జిల్లాలోని పలు శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. కార్తీక సోమవారం పౌర్ణమి కలిసి వచ్చిన వేళ... పవిత్ర స్నానాల కోసం పెద్ద సంఖ్యలో భక్తులు నదీ తీరాలకు తరలి వచ్చారు. కార్తీక పౌర్ణమి రోజున పరమేశ్వరుడికి

2లో...

# పాపాలకు.. పరాకాష్ట

## పావన సన్నిధిలో పాపపు చేష్టలు

- భద్రాద్రి రామాలయంలో అక్రమార్కులు
- రామయ్య సొమ్ము రాబందుల పాలు
- ఈఓ తనిఖీల్లో వెలుగు చూసిన నకిలీ టికెట్లు
- తిలా పాపం తలా పిడికెడులా తాత్కాలిక ఉద్యోగులు
- విరాళాల దుర్వినియోగంపైనా అనుమానాలు
- ఆడిట్‌లోనూ పొంతన లేని లెక్కలు
- అధికారులను చుట్టుముడుతున్న అభియోగాలు



2 లో..

భద్రాచలం, ప్రభాతవార్త : భారతదేశంలో దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో అడుగడుగునా అవినీతి అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. జగత్ రక్షకుడికే .. రక్షణ కరువవగా స్వయాన ఆ శ్రీరామచంద్రుడే తన ఆలయ విశిష్టతను కాపాడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇటీవల వరకు చిన్నాచితక ఆరోపణలతో అబాసుపాలైన ఆలయ నిర్వహణ తాజాగా పూర్తిగా అక్రమాలకు నిలయంగా మారిందన్న ఆరోపణలు చుట్టుముడుతున్నాయి. ఆలయ ఈఓ తనిఖీల్లో నకిలీ సేవా టికెట్లు పట్టుబడినట్లు తెలుస్తుండడం అక్రమాలకు నిలువెత్తు నిదర్శనమౌతోంది. మరో వైపు భక్తులు రామయ్యకు సమర్పించుకునే విరాళాల్లోనూ కొందరు ప్రబుద్ధులు చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు తీవ్ర స్థాయిలో ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. స్వామి సొమ్ములకు సంబంధించి ప్రతీ రూపాయికి లెక్కలు చూడాల్సిన ఆడిట్ విభాగంపై సైతం ఆరోపణలు వస్తుండడం రామయ్య సాక్షిగా అధికారుల పాపాలకు పారాకాష్టగా కనిపిస్తుంది.

# ధర్మమేవ జయతే..

- 970 ఎకరాలపై సర్వ హక్కులు రామయ్యవే
- రామయ్య భూములపై ఏపీ హైకోర్టు సంచనలనాత్మక తీర్పు
- ఎట్టకేలకు వివాదాలకు తెర
- రామయ్య భూముల్లో ఆక్రమణలను తొలగించండి
- రామభక్తిని చాటుకున్న వానరసేన
- ఆంధ్ర, తెలంగాణ రెవెన్యూ అధికారులు, దేవస్థానం అధికారులతో ప్రత్యేక కమిటీ

భద్రాచలం, ప్రభాతవార్త : దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అనేక చోట్ల భూములు ఉన్నాయి. అయితే వీటిలో రాష్ట్ర విభజన అనంతరం భద్రాచలం తెలంగాణలో .. దేవాలయ భూములు కలిగి ఉన్న పురుషోత్తపట్నం ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరిసీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలోకి చేరడం జరిగింది. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి పురుషోత్తపట్నం నందు సర్వే 101లో 970 ఎకరాల భూమిని కలిగి ఉన్నాయి. అట్టి భూమిలో అనేక దశాబ్ధాలుగా వివాదాలకు నిలయంగా మారింది. భద్రాద్రి రాముడి భూమిలకు రక్షణ లేకుండా పోయిందని, ఆక్రమణలకు గురవుతుందని ఆక్రమణల నుండి భూములను కాపాడాలని అనేక దఫాలుగా రామభక్తులు దేవస్థాన అధికారులు స్థానిక అధికారులు ఎన్ని ఫిర్యాదులు చేసినా ఫలితం లేకుండా పోయింది. చివరకు దేవాలయ అవసరాల నిమిత్తం గోశాల నిర్మాణం పనులను సైతం కబ్జాదారులు అడ్డుకుని దేవస్థాన అధికారులను అడుగు పెట్టకుండా చేసిన పర్యాయాలు చోటుచేసుకున్నాయి. దీంతో ఇచ్చట భూములపై పురుషోత్తపట్నంకు చెందిన ప్రజలు పూర్తి ఆధిపత్యం కొనసాగిస్తూ సుమారు 3 తరాల నుండి ఇదే భూములను నమ్ముకుని జీవిస్తున్నామని, ఈ భూములపై సర్వ హక్కులు తమకే చెందుతాయని అనేక డాక్యుమెంట్స్‌ను తయారు చేసి కోర్టును ఆశ్రయించడం జరిగింది.




2లో...

7లో...



16లో...

## దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



16లో...

## ప్రభుత్వ ఆస్పత్రిలో నాణ్యమైన ఆహారం అందించాలి: కలెక్టర్



16లో...

## భద్రాద్రికి పోటెత్తిన భక్తులు

- -కార్తీక పౌర్ణమి సందర్భంగా వేలాది మంది గోదావరి పుణ్యస్నానాలు
- -భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు



## బంక్‌లో గోల్‌మాల్ గోవిందా

- పెట్రోల్ కొట్టించాలంటేనే వణుకు పుట్టిస్తున్న గూడెం బంకులు
- పలుమార్లు వివాదాల్లోకి వస్తున్న పోస్టాఫీస్ బంక్
- తప్పును కప్పిపుచ్చాలని ప్రయత్నించిన యజమాని
- మొద్దునిద్రలో సంబంధిత అధికారులు

## నకిలీ విత్తనాలతో అన్నదాతల అవస్థలు

ప్రతి ఏటా ఇదే తంతు

పట్టించుకోని అధికారులు



2లో...

చంద్రుగొండ, నవంబర్ 7 - ప్రభాతవార్త: జిల్లాలోని చంద్రుగొండ మండలంలో ప్రతీ సంవత్సరం నకిలీ విత్తనాలతో అన్నదాతలు మోసపోతున్న సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి.

# పాపాలకు పరాకాష్ట

అనునిత్యం పవిత్రపుణ్యక్షేత్రమైన భద్రాచలం రామాలయాన్ని వందలాది మంది భక్తులు సందర్శించి మొక్కులు తీర్చుకుంటారు. భద్రాద్రి పవిత్ర గోదావరిలో పుణ్యస్నానం ఆచరించి శ్రీరాముడిని దర్శించుకుంటే సర్వపాపాలు తొలగిపోతాయని, స్వర్గలోక ప్రాప్తి కలుగుతుందని ప్రగాఢమైన నమ్మకం. అంతటి పవిత్రమైన భద్రాద్రి రామాలయంలో అధికారుల నిర్లక్ష్యం మూలంగా అనేక అవినీతి పరమైన ఆరోపణ లను ఎదుర్కొంటుంది. ఇందులో భాగంగా శనివారం శ్రీస్వామి వారికి బంగారంతో తయారు చేసిన తుల దళాలతోను, బంగారు తులసిదళాలను, అదేవిదంగా ఆదివారం బంగారంతో తయారు చేసిన బంగారపు పుష్పాలను స్వామి వారి సుప్రభాతం పలికిన అర్చకులు భక్తి శ్రద్ధలతో ఆరాధన చేసి స్వామి వారి పాదాల వద్ద ఉంచి అర్చన చేస్తారు. ఇది అర్చనలకు భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో తిలకిస్తారు. క్షేత్ర విశిష్టమైన వైదిక పెద్దలు చేసిన ప్రవచనను అలరించి వైష్వవ సంప్రదాయ ప్రకారం విశ్వక్సేన పూజ చేసి, పుణ్యాహవచనం నిర్వహించి కంకణధారణ చేస్తారు. ప్రవరణను పఠించి సీతమ్మకు యోక్త్రాన్ని, రామయ్య యజ్ఞోపవేతాన్ని ధరింపజేస్తారు. మంగళవాయిద్యాలు మారుమ్రోతం దగా మంత్రోచ్ఛరణ మంత్రముగ్ధులను చేస్తుండగా మాంగళ్యధారన కడు రమణీయంగా సాగుతుంది.

**-అధికారుల పర్యవేక్షణ లోపంతో దేవుడి సొమ్ము దోచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులు**

ఇంతటి మహాద్భుతాన్ని తిలకించడానికి భక్తుల ప్రవేశానికి దేవస్థానం దంపతుల వారీగా రూ.500లు ప్రవేశ టిక్కెట్టును కేటాయించారు. ఇట్టి టికెట్లను దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంతకంతో పాటు కార్యాలయం ముద్రణతో పాటు ఆలయ సిబ్బంది పర్యవేక్షణలో భక్తులకు విక్రయిస్తారు. అట్టి టిక్కెట్లను నకిలీవి ముద్రణ చేసి యద్దేచ్ఛగా దేవాలయం కేటాయించిన కౌంటర్ల నందే విక్రయిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి నిదర్శనగా ఆదివారం స్వయాన కార్యనిర్వహణాధికారి శివాజీ తనిఖీలలో నకిలీ టిక్కెట్లు బయటపడినట్లు సమాచారం. ఇంతటి అక్రమాలకు పాల్పడిన, తాత్కాలిక ఉద్యోగిపై నామమాత్రపు చర్యలు తీసుకున్నట్లు తెలుస్తున్నది. ఇటువంటి సంఘటనలు గతంలో అనేక పర్యాయాలు చోటుచేసుకున్నా .. దేవుడి ఆవరణలో దేవుడి సొమ్ముకు ఖణం వేస్తున్న బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలం కావడం వల్లనే తరుచూ ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని రామభక్తులు ఆరోపిస్తున్నారు. దేవస్థానంలో పనిచేస్తున్న పర్యవేక్షణాధికారి, దేవస్థానంను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన ఇన్స్‌పెక్టర్లు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఇటువంటి చర్యలు జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కీలకమైన ప్రసాదాలు, కళ్యాణం టిక్కెట్లు విక్రయ కౌంటర్‌లలో తాత్కాలిక ఉద్యోగులను నియమించడం అనేక అనుమానాలకు తావిస్తుంది. మరికొంతమంది భక్తులకు ఇచ్చే టిక్కెట్లను తనిఖీ వద్ద తీసుకుని వాటిని మరలా టిక్కెట్ల విక్రయ కేంద్రాల్లో ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటువంటి అక్రమాలకు పాల్పడుతున్న ఉద్యోగులపై చర్యలు తీసుకోవాల్సిన కార్యనిర్వహణాధికారి జాలిచూపడం ప్రదర్శించడం అనేక అనుమానాలకు తావిస్తుంది.

**-భక్తుల విరాళాలు పక్కదారి పడుతున్నాయని ఆరోపణలు**

శ్రీసీతారామచంద్రస్వామి వారికి విరాళాలు సమర్పించుకుంటే పుణ్యం కలుగుతుందని భక్తులకు ప్రగాఢ విశ్వాసం. ఆ విశ్వాసాన్ని కొంతమంది అధికారులు సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భక్తులు ఇచ్చే విరాళాలలో కొన్నింటికి రశీదులు ఇవ్వడం లేదని, ప్రతి విరాళం రికార్డుల్లో నమోదు కావడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు. ఈ పుణ్య క్షేత్రానికి దేశనలుమూలల నుండి విచ్చేసే భక్తులకు నాణ్యమైన భోజనం వసతి కల్పించాలని అనేకమంది దాతలు లక్షలాది రూపాయలలో విరాళాలుగా సమర్పిస్తున్నారు. కానీ భక్తులకు శ్రీస్వామి వారి ప్రసాదంగా భావించి అత్యంత భక్తి శ్రద్ధలతో చేసే భోజనం విషయంలో కూడా వ్యాపార దృక్పధంతో చూస్తూ నాణ్యత లేని భోజనం పెడుతున్నారని అనేకమంది భక్తులు విమర్శిస్తున్నారు.

**-అధికారుల వ్యక్తిగత సేవల్లో నిమగ్నమైన తాత్కాలిక ఉద్యోగులు**

సుమారు రామాలయంలో తాత్కాలిక ఉద్యోగులు 100 మంది, శానిటేషన్‌లో 75 మంది పనిచేస్తుండగా వీరిలో మూడు వంతు భాగం దేవస్థానం అధికారుల ఇండ్లల్లోను, కార్యాలయాల్లోను పనులకు ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనినే అలుసుగా తీసుకుని మా వెనుక ఫలానా బాస్ ఉన్నాడు ... నేను డ్యూటీ చేసినా .. చేయకపోయినా .. నా జీతం నాకు వస్తుంది ... అనే ధీమాతో తాత్కాలిక ఉద్యోగులు ప్రవరిస్తున్నారు. అంతేకాక ఈ తాత్కాలిక ఉద్యోగులు అధిక భాగం సిఫార్సుల మీద, లంచాలతోను ఉద్యోగం పొందినట్లు ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. అందువలన ఈ ఉద్యోగులు అధికారులను సైతం లెక్కచేయకుండా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు వినిస్తున్నాయి.

**-రామాలయంలోని ఖర్చులపై జరుగుతున్న ఆడిట్‌లో నిబద్ధత ఎంత ...?**

ఈ నెల 3వ తారీఖు నుండి భద్రాచలం రామాలయంలో నిధుల రాబడి, ఖర్చులపై జరుగుతున్న ఆడిట్‌లో ఎన్నో అవకతవకలు బయట పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఆలయంలో పనిచేసే ముఖ్యమైన అధికారులు ఈ అవకతవకలను బయటకు పొక్కకుండా రహస్యంగా ఉంచుతూ ఆడిట్ అధికారులను ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నట్లు ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఆడిట్ నిర్వహిస్తున్న అధికారులు శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయ ప్రతిష్ఠతను పెంచే విధంగా నిజాలను నిగ్గు తేల్చి రాముడి సొమ్మును కాపాడాలని ఆ విధంగా మనస్సు మారేటట్లు శ్రీరాముడే కల్పించాలని భక్తులు కోరుకుంటున్నారు. ఖర్చుల జమ బందీలపై జరిగే తనిఖీలు ఈ నెల 18వ తారీఖు వరకు జరగనున్నట్లు సమాచారం.

# ధర్మమేవ జయతే..

దీనిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రీయ వానరసేన అధ్యక్షులు మల్లికార్జునమూర్తి ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించడం జరిగింది. ఇరువర్గాల వాదనలను క్షుణ్ణంగా పరిశీలించిన న్యాయస్థానం చివరిగా ఈ భూములు శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికే చెందుతాయని, ఈ భూములలో ఉన్న ఆక్రమణలను తక్షణమే తొలగించి దేవస్థాన అధికారులకే అప్పచెప్పాల్సిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. న్యాయస్థానం తీర్పుపై దేశవ్యాప్తంగా రామభక్తులు హర్షతిరేకాలను వ్యక్తం చేశారు. దశాబ్దాల తరబడి వివాదాలకు నిలయంగా మారిన ఈ భూముల వ్యవహారంపై ఏపీ హై కోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటన ద్వారా తెలియజేసింది. రామయ్య భూముల పరిరక్షణలో రామభక్తిని చాటుకున్న సుప్రీంకోర్టు న్యాయవాది వానరసేన రాష్ట్రీయ అధ్యక్షులు మల్లికార్జునమూర్తికి దేవస్థానం కార్యనిర్వహణాధికారి బి.శివాజీ, అధికారులు, రామభక్తులు,ఆదివాసీలు, దమ్మక సేవా సమితి, భక్తరామదాసు సేవా సమితి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

**-ఆంధ్ర, తెలంగాణ రెవెన్యూ అధికారులు, దేవస్థానం అధికారులతో ప్రత్యేక కమిటీ**

శ్రీసీతారామచంద్రస్వామి వారి 970 ఎకరాల భూములను పరిరక్షించాలని, తక్షణమే ఈ భూములలో ఉన్న ఆక్రమణలను తొలగించి దేవస్థానానికి అప్పజెప్పాలని ఆదేశిస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరిసీతారామరాజు జిల్లా చింతూరు సబ్‌కలెక్టర్ పర్సున్‌అహ్మద్‌ఖాన్, ఎటపాక తహసిల్దార్‌లను తెలంగాణ రాష్ట్రం భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం సబ్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ శ్రీనివాస్ యాదవ్, దేవస్థానం అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. దీనిపై చింతూరు సబ్ కలెక్టర్ పర్సున్ అహ్మద్‌ఖాన్ సోమవారం కార్యాలయం డివిజన్‌లోని రెవెన్యూ అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు.

# ఓం నమ: శివాయ

నమక, చమక, మహాన్యాస ఏకదశ రుద్రాభిషేకాలు చేస్తున్నారు. భక్తుల శివనామస్మరణతో శివాలయాలు మార్మోగుతూ... ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. రాష్ట్రంలో కార్తీకమాసం 2వ సోమవారం పూజలు కార్తీక సోమవారం, పౌర్ణమి కలిసి వచ్చిన వేళ... ప్రత్యేక పుణ్యస్నానాలు ఆచరించారు. కార్తీక పౌర్ణమి రోజున పరమేశ్వరుడికి నమక, చమక, మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకాలు చేస్తున్నారు. శివాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. సోమవారం సాయంత్రం కోటిదీపోత్సవం నిర్వహించారు. దాదాపు అన్ని దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. శివునికి ఎంతో ప్రీతిపాత్రమైన కార్తీకమాసం సందర్భంగా శివాలయాల్లో పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా స్వామి అమ్మవార్లను దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సాయంత్రం 6:30 గంటలకు ఆలయ ముందు భాగంలో జ్వాలా తోరణోత్సవం నిర్వహించారు. రాత్రి 7:30నుంచి ఆలయ పుష్కరిణి వదనద లక్ష దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఖమ్మం జిల్లాలోని దాదాపు అన్ని దేవాలయాల్లో ప్రధానంగా శివాలయాలలో గుంటుమల్లేశ్వరస్వామి దేవాలయం, రోటరీనగర్‌లోని రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం, దుర్గాదేవి ఆలయం, వెంకటేశ్వరస్వామి దేవాలయాలు, రామాలయాలు ఇలా ప్రతి దేవాలయాల్లో కూడా భక్తులు ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. కుటుంబ సమేతంగా తరలివచ్చి ఒక్కొక్కరు 365 ఒత్తులను వెలిగించారు. నేటి మంగళవారం చంద్రగ్రహణం కావడంతో భక్తులు ఒకరోజు ముందుగానే కార్తీక సోమవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# నకిలీ విత్తనాలతో అన్నదాతల అవస్థలు

వాటిని అరికట్టాల్సిన వ్యవసాయ అధికారులు కొందరు డీలర్లతో కుమ్మక్కై వారిచ్చే మామూళ్లకు తలవొగ్గి డీలర్లపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వినపడుతున్నాయి. అందులోనే భాగంగా ఈ ఏడాది కూడా నకిలీ విత్తనాలతో నష్టపోయిన అన్నదాతలు ఒక్కొక్కరుగా బయటికి వస్తున్నారు. సోమవారం ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే... చంద్రుగొండ మండలం పోకలగూడెం గ్రామంలో శివ సాయి ఏజెన్సీ అనే షాపులో అదే గ్రామానికి చెందిన సుమారు 20 మందికి పైగా సన్న చిన్నకారు రైతులు ఈ ఏడాది మిర్చి విత్తనాలను కొనుగోలు చేశారు. రైతులు తెలిపిన ప్రకారం వివరాలు... తేజ రకం మిర్చి విత్తనాలు కావాలని వెళ్లి అడిగిన ప్రతీ ఒక్క రైతుకు వాటి కంటే ఈ కొత్త రకం విత్తనాలు ఎక్కువ దిగుబడి వస్తుందని వారు అడిగిన విత్తనాలు కాకుండా కొత్తరకం విత్తనాలు సదరు డీలర్ వారికి అంటగట్టినారు. డీలర్ మాటలు నమ్మి రైతులు ఆ విత్తనాలు ఒక్కో ప్యాకెట్ రూ.400 చొప్పున కొనుగోలు చేసి మిర్చి సాగు చేశారు. మూడు నుంచి నాలుగు నెలలు గడుస్తున్న సమయంలో అసలు రంగు బయటపడిందని, నకిలీ అని గుర్తించిన అన్నదాతలు సదరు డీలర్‌ని నిలదీసిన అన్నదాతలకు డీలర్ కొందరికి నారు కొనుగోలు చేసి ఇవ్వడంతో ఉన్న మొక్కలను పీకేసి మళ్లీ మిర్చి సాగు చేసినారు. ఈలోగా మిగిలిన అందరూ రైతులు అదే తరహాలో నకిలీ విత్తనాలు అని తేలడంతో అందరూ రైతులు సదరు డీలర్‌ని నిలదీయగా నేను ఏమీ చేసేది... నేను కొనుగోలు చేసిన డీలర్ బోర్డు తిప్పేసినాడు. కావాలంటే మీరు కేసు పెట్టుకోండి అంటూ డీలర్ తెలపడంతో అన్నదాతలు చేసేదేమీ లేకఅందరూ మీడియాని ఆశ్రయించారు. మిర్చి తోటల్లో ఉన్న అన్నదాతలను పలకరిస్తే ఒక్కొక్కరు ఒక్కో విధంగా వారు మోసపోయిన తీరును మీడియాకు తెలిపారు.

మాలాంటి పేద రైతులను మోసం చేసినాడు అంటూ కన్నీటి పర్యంతమైనారు. ఇప్పటికే ఎకరానికి లక్షకు పైగా పెట్టుబడి పెట్టానాము. నాలుగైదు నెలలు కావస్తున్నా ఇంతవరకు తోట పెరగడం లేదు అంటూ తెలిపారు. సన్నకాయల రకం కాకుండా లావులు రకం అవ్వడంతో ఐదు ఆరు రకాల విత్తనాలు కలిపి ఉన్నాయని, రైతులు చంటి, ప్రసాద్, వెంకటేశ్వర్లు, వెంకన్న, రాంబాబు, గంగరాజు, ముత్యాలరావుతో పాటు మరికొందరు రైతులు తెలిపారు. గత సంవత్సరం కాలం నుంచి ఇదే పోకలగూడెం గ్రామంలో మరికొంతమంది రైతులను మరొక డీలర్ మోసానికి బలైపోయినారు. ఇప్పటికి ఆ రైతులు న్యాయం కోసం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారు. ఈ సంవత్సరం కూడా అదే తరహాలో నకిలీ విత్తనాలతో అన్నదాతలు ఇదే గ్రామంలో మోసపోవడం చూస్తే ఏ స్థాయిలో నకిలీ విత్తనాలు రైతులకు అంటగడుతున్నారని తెలుస్తుంది. నిన్న మొన్నటి వరకు గుమ్మస్వాలగూ ఉన్న వారు నేడు పురుగుమందుల షాపు యజమానుల అవతారమెత్తి ఈ మారుమూల ప్రాంతంలో రైతులను నిలువునా దోపిడి చేయడం దురదృష్టకరం. ఇదే డీలర్ గత ఏడాది బాల్యాతండా గ్రామానికి చెందిన కొందరు రైతులని మోసం చేసి వారికి నష్టపరిహారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇంత జరుగుతున్నా అరికట్టాల్సిన వ్యవసాయ అధికారులు డీలర్లు ఇచ్చే మామూలుకు అలవాటు పడి డీలర్లపై చర్యలు తీసుకోకపోవడంతో ఇలాంటి డీలర్ల చేతిలో అమాయక అన్నదాతలు అన్యాయంగా బలైపోతున్నారు. పత్రికల్లో వచ్చిన రెండు మూడు రోజుల్లో మాత్రమే ఏడీ స్థాయి అధికారులు మండలంలో హడావుడి చేస్తారు. డీలర్‌ని ఆఫీస్‌కి వచ్చి కలవాలని అంటూ హుకుం జారీ చేస్తూ వారిచ్చే కాసులు తినుకోవడం శర మామూలే అని అగ్రికల్చర్ అధికారులపై మండలంలో అన్నదాతలు బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. ఈసారి అన్నదాతలుగా న్యాయం జరగకపోతే సదరు డీలర్లపై సంబంధిత అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కలెక్టర్ అయినా అన్నదాతలను ఆదుకుంటారని మీడియా ద్వారా కోరారు.

**- నకిలీ విత్తనాలు అని డీలర్‌ని అడిగితే కేసు పెట్టుకోమన్నాడు : రైతు చంటి**

పోకలగూడెం గ్రామంలో శివసాయి అనే ఫెర్టిలైజర్ షాపులో మిర్చి విత్తనాలు కొనుగోలు చేసి రైతు చంటి ఒక్కో ప్యాకెట్‌కి రూ.400 చొప్పున ఎకరా నికి సరిపడే విత్తనాలు సన్నరకం మిర్చి అడిగితే వాటి కంటే ఈ రకం మంచివి అంటూ వేరే కొత్తరకం విత్త నాలు డీలర్ ఇచ్చినట్లు తెలిపారు. తీరా నారు పోసి పంట సాగు చేసి నాలుగు నెలలు గడుస్తున్న సమయంలో నకిలీ విత్తనాలనీ తేలి డీలర్‌ని నిలదీశాం. నేనేం చేసేదేమీ లేదు.. కావాలంటే కేసు పెట్టుకోమని తెలిపాడు.

**- నకిలీ విత్తనాలు ఇచ్చి మోసం చేశాడు : రైతు ప్రసాద్**

శివసాయి అనే షాపులో మిర్చి విత్తనాలు కొని సాగు చేస్తే నకిలీ విత్తనాలు ఇచ్చి మోసం చేశాడని రైతు ప్రసాద్ తెలిపారు. ఇప్పటికే లక్షలు పెట్టుబడి పెట్టి పంట సాగు చేస్తే మరో రెండు నెలల్లో పంట చేతికి వస్తుందన్న సమయంలో నకిలీ అని తేలడంతో డీలర్నీ నిలదీస్తే కావాలంటే మిర్చి నారు కొనిస్తా మళ్లీ వేసుకోండని సమాధానమిచ్చాడు.

**- నకిలీ విత్తనాలతో మోసపోయి మళ్లీ తోట వేసాం: మహిళా రైతు**

మేము కూడా ఇదే గ్రామంలో శివసాయి షాప్ లోనే మిర్చి విత్తనాలు కొనుగోలు చేసి మోసపోయినాం. డీలర్ వేరే వారి వద్ద మిర్చి నారు కొనియడంతో మరలా తోట వేయడం వల్ల దిగుబడి తగ్గి పోతుంది. నారు ఒక్కటే తప్ప పెట్టుబడి డబుల్ ఖర్చు అవుతుందని మహిళా రైతు తెలిపారు. మాలాగానే ఈ గ్రామంలో మరికొంత మంది నకిలీ విత్తనాలతో మోసపోయామని తెలిపారు.

**- డీలర్ వివరణ కోరగా...**

నకిలీ విత్తనాలు వాస్తవమే .. కొత్తరకం విత్తనాలు అధిక దిగుబడి వస్తుందని చెప్పడంతో రైతులు కొందరు మిర్చి విత్తనాలు కొనుగోలు చేసి సాగు చేసిన వాటిలో కొన్ని కల్తీ రావడం జరిగిందన్నారు. నేను కూడా కంపెనీ వారి ఇచ్చిన విత్తనాలను రైతులకు అందించడం జరిగిందన్నారు. కంపెనీ వారే నన్ను మోసం చేశారు అంటూ తెలిపారు. రైతులు కొందరికి మిర్చి నారు కొనడం జరిగిందని, మిగిలిన రైతులకు కూడా నారు కొనిద్దాం అనుకుంటే కంపెనీ వారు సహకరించడం లేదని అందుకే ఈ కంపెనీపై వ్యవసాయ శాఖ అధికారికి, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తానని అన్నారు.

# మామిడి చెట్లపై గొడ్డలి వేటు

**- 120 మామిడి చెట్ల నరికివేత- స్థలవివాదం.. మామిడి చెట్లు బలి- కోర్టు పరిధిలో స్థల వివాదం**
**- అధికారులకు ఫిర్యాదు చేసిన బాధితులు- తనకు ఏ సంబంధం లేదంటున్న మున్సిపల్ వైస్ ఛైర్మన్**

*ఇల్లెందు, ప్రభాతవార్త :*
ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని 604, 605, 606, 607, 608 సర్వే నంబర్లలోని తేజావత్ దుర్గాదేవికి చెందిన ఎకరంన్నర భూమిలో గల 120 మామిడి, టేకు చెట్లు సోమవారం నరికివేతకు గురయ్యాయి. ఇవే సర్వే నెంబర్లలో మాజీ నక్సలైట్ అయిన తనకు





ప్రభుత్వం పట్టా భూమి ఇచ్చిందని కొడెం సమ్మయ్య అంటున్నారు. ప్రధానంగా ఈ ఎకరంన్నర భూమికి ఆనుకొని ఇల్లెందు మున్సిపల్ వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషాకు చెందిన కొంత స్థలం ఉండటం వల్ల రాజకీయ కక్షల నేపథ్యంలో ఇదంతా చేస్తున్నట్లు వైస్ ఛైర్మన్ ఆరోపిస్తున్నారు. అసలు తనకు సంబంధం లేని స్థల వివాదంలో తనపై ఎందుకు కోర్టులో పిటీషన్లు వేస్తూ అధికారులకు ఎందుకు ఫిర్యాదు చేస్తున్నారో అర్థం కావడం లేదని ఆయన అంటున్నారు. ఆ స్థలం పక్కనే తన సొంత భూమి ఉండటమే కారణమా అని జానీపాషా వాపోతున్నారు. అసలు స్థలం గిరిజన మహిళకావడంతో గిరిజనేతరుడైనందున తనపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. సోమవారం ఉదయం ఎనిమిదిన్నర గంటల ప్రాపంతంలో కొడెం సమ్మయ్యతో పాటు దాదాపు ఏభై మంది వరకు గొడ్డళ్లతో వచ్చి ఇష్టానుసారంగా చెట్లను నరికివేసినట్లు స్థానికులు అంటున్నారు. చెట్లను నరికే సమయంలో తాము ఆపే ప్రయత్నం చేయడంతో తమ భూమిలో ఉన్న అక్రమంగా వేసిన చెట్లను నరుకుతున్నామని, తమ జోలికి వస్తే ఇక మీ ఇష్టమని బెధిరించినట్లు అంటున్నారు. దీంతో స్థానికులు కూడా భయభ్రాంతులకు గురైనట్లు తోట కాపలాదారులు అంటున్నారు. తోట యజమాని అయిన తేజావత్ దుర్గాదేవి మాట్లాడుతూ ఈ స్థలపై 2018లో రిట్ పిటీషన్ వేయడంతో పాటు, 2019లో కొడెం సమ్మయ్య నోటీసులు పంపడంతో తిరిగి తాము నోటీసు పంపినట్లు వెల్లడించారు. అంతే కాకుండా ఈ స్థల వివాదంలో కోర్టు స్టే ఇచ్చినట్ల వెల్లడించారు. తనకు 2011 నుంచి పట్టా ఉందని ఆమె స్పష్టం చేస్తున్నారు. ఈ స్థలంలో మామిడి చెట్లపైనే తన జీవనం ఆధారపడి ఉందని, సుమారుగా 120 చెట్లను నరికివేదయంతో తన



జీవనం అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తోటలో ఉన్న కొన్ని టేకు చెట్లను సైతం నరికారని తెలిపారు. కొంతమంది కావాలనే తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, మామిడి చెట్ల నరికివేతపై కోర్టును ఆశ్రయించి, అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మండలంలో మాజీ ఎమ్మెల్యే పాయం విస్తృత పర్యటన

*గుండాల, నవంబరు 7 ప్రభాతవార్త :*
మండలంలో పినపాక మాజీ ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు సోమవారం విస్తృతంగా పర్యటించారు. మండల కేంద్రంలోతోపాటు శెంభునిగూడెం, వెన్నెలబైలు, గలభ, పోతిరెడ్డిగూడెం, కొడవటంచ, పాలగూడెం, పడుగోనిగూడెం, ముత్తాపురం తదితర గ్రామాల్లో పర్యటించి ప్రజలనుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పోడుభూముల సర్వే సక్రమంగా నిర్వహించేలా చూడాలని ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు పొందిన 6 కుంటుబాలకు చెందిన 120 ఎకరాల సాగుభూమిలో ఫారెస్ట్ అధికార్లు ట్రెంచ్‌లు కొట్టారని తిరిగి భూమిని ఇప్పించాలని రైతులు



కోరారు. గ్రామాల్లో అంతర్గతరోడ్లు, అర్హత కలిగిన వారికి ఆసరా పెన్క్షన్‌లు మంజూరి అయ్యేలా చూడాలని మిషన్‌బగీరథ పైప్‌లైన్‌లు వేసి నల్లా కనెక్షన్‌లు ఇచ్చినప్పటికీ త్రాగునీరు రావడంలేదని ఆయా గ్రామ ప్రజలు పాయం దృష్టికి తీసుకెళ్ళారు. శెట్టుపల్లిలో మల్లెల రమేశ్, గుండాలలో యస్‌కె వాజిద్, సుతారి జగ్గయ్య,ఆదిలక్ష్మి, కొడవటంచలో పర్శక రవిల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా గడ్డం రవి కుమార్తె మరణించడంతో కుటుంబ సభ్యులను పరామర్శించారు. పాలగూడెం గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యులు వసంతరావు మరణించడంతో కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను అధికార్ల దృష్టికి తీసుకెళ్ళి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు ఈ పర్యటనలో మాజీ ఎంపిపి చాట్ల పద్మ, యస్‌కె ఖదీర్, దారా అశోక్, గొగ్గెల రాంబాబు, ముత్తాపురం సర్పంచ్ పూనెం సమ్మయ్య, మోకాళ్ళ బుచ్చయ్య, శంకర్, రమేశ్, బాటయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఉద్యోగాల అభ్యర్థుల కోసం రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు

*కామేపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:*
కామేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని గోపాలపురం క్రీడా ప్రాంగణం వినియోగంకు సంబంధించిన పనులను యుద్ధప్రాతిపదికన,ముమ్మరంగా చేసిన్నట్లు సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్ సోమవారం తెలిపారు.క్రీడా ప్రాంగణాన్ని క్లీన్ చేసి, గ్రావెల్‌తో లెవలింగ్ పనులు చేపట్టడం జరిగిందన్నారు.అదే విధంగా నర్సరీ ప్రదేశాన్ని ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ అజ్మీర రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో క్లీన్ చేసిన్నట్లు తెలిపారు.అనంతరం కామేపల్లి క్రీడ ప్రాంగణం నందు పోలీస్ ఉద్యోగాల అభ్యర్థుల కోసం రన్నింగ్ ట్రాక్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఆయా



కార్యక్రమాలను పంచాయితీ సెక్రటరీ పెంద్ర అనిల్‌కుమార్ పర్యవేక్షించారు.క్రీడా ప్రాంగణం,రన్నింగ్ ట్రాక్‌ను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు.

# టిడి వ్యాధి నిరోధక టీకాల ప్రత్యేక కార్యక్రమం

*కల్లూరు, నవంబర్ 07, ప్రభాతవార్త*
కల్లూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి పిల్లలకు టిడి వ్యాధి నిరోధక టీకాల ప్రత్యేక కార్యక్రమాన్ని సోమవారం జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్ ప్రారంభించారు. ధనుర్వాతం, డిప్తీరియా రాకుండా ఈ టీకా కాపాడుతుందని, కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 5 నుండి 10వ తరగతి పిల్లలు మొత్తం 1128 మందికి టీకా వేయనున్నట్లు వైద్యులు డాక్టర్ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీజన్య, డాక్టర్ శ్రీవిద్య, సీహెచ్ఓ జే. రేవతి, సూపర్‌వైజర్ రామారావు, పాఠశాల హెచ్ఎం. నున్నా కృష్ణయ్య, ఎఎన్ఎం. రజని, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ:.ఇద్దరికి గాయాలు



*తిరుమలాయపాలెం,నవంబర్ 7, ప్రభాతవార్త :*
ఆర్టీసీ బస్సు ను వెనుక భాగంలో లారీ డీకొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు గాయాలు కాగా మరి కొందరికి స్వల్ప గాయాలు ఆయన సంఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది. స్దానికులు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో హైదర్‌సాయిపేట నుండి ఖమనమంకు వెల్తున్న ఖమ్మం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు పిండిప్రోలు వద్ద వరంగల్ వైపు నుంచి ఖమ్మం వెలుతున్న లారీ, బస్సు వెనుక భాగంలో ఢీ కొట్టి పక్కనే ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ లోకి దూసుకెళ్ళిన లారీ తృటిలో పెను ప్రమాదం తప్పినట్లు స్దానికులు తెలిపారు. ప్రమాదంలో మండల పరిధిలోని అజ్మీర తండాకు చెందిన నరేష్‌కి, కూసుమంచి మండలానికి చెందిన లింగస్వామికి గాయాలైయ్యాయి. గాయాలైన వారిని 108 వాహనం ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి

*కారేపల్లి, ప్రభాతవార్త,*



పొలానికి నీళ్లు పెడితూ వెళ్లగా షాక్‌కు గురై బానోతు వినోద్ (30) అనే వ్యక్తి సోమవారం వ్యవసాయ భూమి ప్రాంతంలో మృతి చెందిన సంఘటన సింగరేణి మండలంలో చోటుచేసుకుంది. మండల పరిదిలోని గుంపెళ్లగూడెంకు చెందిన బానోతు వినోద్‌కుమార్ తాను సాగుచేస్తున్న మిర్చితోటకు నీళ్లు కట్టటానికి వెళ్లి ప్రమాదశాత్తు కరంటు షాక్‌కు గురై చనిపోయాడు. తండ్రి బానోతు లాలు పిర్యాదు మేరకు ఎఎస్ఐ రాజకుమారి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సొసైటీ వైస్‌చైర్మన్ దారావత్ మంగీలాల్, తెరాస గ్రామ శాఖ అద్యక్షులు బానోతు వీరన్న (చక్రం), మండల తెరాస యూత్ అధ్యక్షులు ఎర్రబెల్లి రఘు ఉపాధ్యక్షులు తిప్పారపు నాగేంద్రబాబులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# ట్రాన్స్‌ఫార్మర్, కాపర్ వైర్ దొంగిలించిన గుర్తుతెలియని వ్యక్తులు

*వైరా,నవంబర్07,ప్రభాతవార్త:*



పినపాక వద్ద వైరా నది ప్రక్కన ఉన్న వ్యవసాయ మోటార్ల కోసం ఏర్పాటు ఏసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ వైర్‌ను కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు మూడు రోజుల క్రితం దొంగిలించారు. ఉదయం పొలానికి వెళ్లిన రైతు షేక్ సైదులు దేశభక్తిని సురేష్‌తో పాటు మరికొంతమంది రైతులు అక్కడికి వెళ్లి చూడడంతో ట్రాన్స్‌ఫార్మర్ వైర్లు తప్పించి ట్రాన్స్‌ఫార్మర్‌లో వైర్‌ను దొంగిలించారని గుర్తించి రైతులు వైరా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ESTD:2007 EAMCE,ICET,ECET&POLYCET:AKIT
ABDUL KALAM INST OF TECH SCIENCES
( Approved by AICTE, New Delhi & Affiliated to JNTUH,Hyderabad)
VEPALAGADDA – V ,SUJATHANAGAR-M, BHADRADRI KOTHAGUDEM – DIST
E-mail id: akits.org@gmail.com, www.akits.ac.in
cell No:9963158182,7981513692

ADMISSION NOTIFICATION FOR CATEGORY –'B' SEATS

Applications are invited for admission into MBA in Management Quota (B-Category seats-30%) for the academic year 2022-23. Application forms are available in the college office free of cost of 200 Rs and can be downloaded from the college website. Eligibility as per the Telangana State Government norms. Applications can be submitted in person in the college for CAT-B seats on or 11.11.2022.

| Course | MBA |
|---|---|
| Total Intake | 60 |
| B-Category (30%) | 18 |

Date:02.11.2022. Principal

# ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

**ములకలపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** భారత కార్మిక వర్గ శ్రేయస్సు కోసం ఏఐటీయూసీ కార్మిక సంఘము 1920 అక్టోబర్ 31న ఆవిర్భావం చెంది 103ఏళ్ళు కల్గిన ఏకైక ఘనమైన పోరాటాల చరిత్ర ఏఐటీయూసీ దక్కిందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్ అన్నారు. ములకలపల్లి, రాజుపేట, పూసుగూడెం, జగన్నాథపురంలో జరిగిన వేడుకల్లో జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ...కార్మికవర్గ అభివృద్ధి కోసం అనేక చట్టాలు 44 లేబర్ కోడ్‌లు సాధించి, కార్మిక ఉద్యోగ కుటుంబాల్లో వెలుగులు నింపిన చరిత్ర ఏఐటీయూసీకి ఉందని లాలలజపతిరాయ్, జవహార్‌లాల్ నెహ్రూ, వీవీ గిరి, ఇంద్రజిత్ గుప్త లాంటి ఉద్దంతులు ఏఐటీయూసీకి నాయకులుగా ఉన్నారని అన్నారు. పోరాటాల ద్వారా పరిశ్రమలు, బ్యాంక్స్, జాతీయ కరణ చెయ్యగా 70ఏళ్ళు కాపాడిన ప్రభుత్వరంగ సంస్థలు మొత్తం మోడీ ప్రభుత్వం ప్రైవేట్ పెట్టుబడి దారులకు అమ్మకాలు చేస్తున్నరని విమర్శలు చేశారు.




## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



మండల పరిధిలోని డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి గ్రామపంచాయతీలో రేగుబల్లి కాలనీలో నూతనంగా నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మలు సోమవారం పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంబించారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సీడీపీ నిధులు రూ.2,40వేలు, రూ.2,60వేలు, రూ.1,60వేలు నిధులతో గ్రామంలోని సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నెం సత్యనారాయ ణమూర్తి, స్థానిక సర్పంచ్ పూజారి మోహన్‌రావు, ఉపసర్పంచ్ జెట్టి రామకృష్ణ, ఎం.డీ.జానిపాషా, కాలువ పూర్ణయ్య, బొల్లి వెంకటారావు, తూరుబాక సర్పంచ్ భూక్యా చందు, దామెర్ల శ్రీనివాసరావు, మోతుకూరి శ్రీకాంత్, పొడియం సుబ్బారావు, గంటల సురేష్, జెట్టి రాజేష్, మునేంద్ర, గంటల ప్రశాంతి, పాల్గొన్నారు.

## పెనుబల్లి రాముడు మృతదేహానికి నివాళులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



దుమ్ముగూడెం టీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం మండల నాయకులు పెనుబల్లి చంటి తండ్రి పెనుబల్లి రాముడు అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని టిఆర్ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండల కమిటీ సోమవారం చిన్నఆర్లగూడెంలో సందర్శించి నివాళులు అర్పించారు. ఆ పార్టీ మండల అధ్యక్షులు అన్నె సత్యనారా యణమూర్తి, కార్యదర్శి కణితి రాముడు, ఎంపీపీ రేసులక్ష్మి, ఎం.డీ.జానిపాషా, ఆర్లగూడెం ఉపసర్పంచ్ కొర్సా నర్సింహారావు, శ్రీనివానావు, మోతుకూరి శ్రీకాంత్, పొడియం సుబ్బారావు, పాల్గొన్నారు.

## కాక శాంతమ్మను పరామర్శించిన టిఆర్ఎస్ నాయకులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



మండల పరిధిలోని కే.వీరభద్రాపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు కాక శాంతమ్మ ఇటీవల పక్షవాతం భారిన పడడంతో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నె సత్యనారాయణమూర్తి, ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మలు సోమవారం ఆమెను పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు, దామెర్ల శ్రీనివాస్, పొడియం సుబ్బారావు, కెల్లా శేఖర్, ప్రగళ్ళపల్లి ఉపసర్పంచ్ వెంకటలక్ష్మి, జిలకర్ర గంగరాజు, దేగల శివ, మునేంద్ర, పాల్గొన్నారు.

## గోదావరి వరద బాధిత ప్రజలకు ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

**-సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో రోడ్డుపై వంటవార్పు**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :




గోదావరి వరద ముంపు ప్రాంత ప్రజలకు ప్రభుత్వమే పక్క ఇండ్లు నిర్మాణం చేపట్టి ఇవ్వాలని, ముక్యమంత్రి కేసిఆర్ వరద ముంపు ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రామాపురం రోడ్డుపై వంటావార్పు కార్యక్రమాన్ని బాధితులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ మణుగూరు ఏరియా కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ .. మూడ నెలల క్రితం గోదావరి ఉప్పొంగి ఇండ్లు మునిగిపోయి కట్టుబట్టలతో ప్రజలు నిరాశ్రయులు అయ్యారని, వారి సమస్య పరిష్కారం కోసం భద్రాచలం ముంపు ప్రాంతాన్ని పరామర్శకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ రూ.10వేలు ఇస్తామని మెట్ట ప్రాంతంలో పక్కా ఇండ్ల నిర్మాణం చేటప్టి ఇస్తామని వారి అభివృద్ధికి రూ.10వేల కోట్లతో కేటాయిస్తామని చెప్పి ప్రగల్బాలు పలికి హామీ ఇచ్చి కనీసం ఇప్పటివరకు పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నెలలుగా మండల అదికారులకు జిల్లా కలెక్టర్‌కు, అనేకమంది ప్రజాప్రతినిదులకు మా గోడు విన్నవించుకున్నప్పటికి, కేసిఆర్ హామీ నిలబెట్టుకోవాలని, కోరినప్పటికి ఎలాంటి స్పందన లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో త్యాగాలతో నిర్మించుకున్న తెలంగాణలో ఈ తెలంగాణ ప్రజలే కూడు గూడు నీడ కోసం అడగడం దారుణమని వారన్నారు. సర్వే నెంబర్ 10,437,438,452,453,454లలో ఖాళీగా ఉన్న స్థలాన్ని ముంపు ప్రాంత ప్రజలకు కేటాయించాలని, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీగా తరుపున కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వై.ఎస్.రెడ్డి, సత్యనారాయణ, బండ్ల వెంకటేశ్వర్లు, ఐఎఫ్టీయూ మణుగూరు ఏరియా అద్యక్షులు మలికంటి రాము, పావురాల లాలయ్య, లలిత, ఆర్.లక్ష్మిజ్యోతి, కుంజ భద్రమ్మ, ఎస్డీ జీవత్, కోరం మీనాక్షి, అనంతలక్ష్మి, రమాదేవీ, బట్టు రవి, వహీద్‌పాషా, ఎస్డీ రఫీ, మనోజ్, లక్ష్మి, లక్ష్మణ్, శ్రీను, సునీత, రాణి పాల్గొన్నారు.

## తహసిల్దార్‌కి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్ధులు వినతిపత్రం అందజేత

**-విద్యార్ధుల సమస్యలపై విద్యార్ధులు నేరుగా కలవచ్చు**

**-తహసిల్దార్ భగవాన్ రెడ్డి**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:




భద్రాద్రి జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ విద్యార్ధి విభాగం నాయకుల సందీప్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్ధులతో ర్యాలీగా తరలి వెళ్ళి తహసీల్దార్ కార్యాలయంలోని తహసీల్దార్ భగవాన్ రెడ్డిని కలిసి విద్యార్ధుల ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు త్వరగా ఇవ్వాలని మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ భగవాన్ రెడ్డి వారితో మాట్లాడుతూ.. ఇప్పటివరకు ఏ ఒక్క విద్యార్ధికి చెందిన ఆధాయ, కుల ధ్రువీకర పత్రాలు పెండింగ్‌లో లేవ్వని ఎవరైనా విద్యార్ధులు తమ ఆధాయ, కుల ధ్రువీకరణ, పలు పత్రాలు అత్యవసరం ఉన్నా ఏమైనా సమస్య ఉంటే వెంటనే నేరుగా కలిసి చెబితే తమ సమస్య పరిష్కారం వెంటనే జరుగుతుందని సానుకూలంగా స్పందించి విద్యార్ధులకు ఎస్ఎఫ్ఐ విభాగానికి సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనగరంలో మెగా ఆయుష్ వైద్యశిబిరం విజయవంతం

**-300ల మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::

మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో శ్రీచిన్నజీయర్‌స్వామి శాఖ వికాస తరంగిణి, లయన్స్ క్లబ్, తెలంగాణ రాష్ట్ర ఆయుష్ డిపార్టుమెంట్ భద్రాచలం వారి ఆద్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత మెగా ఆయుష్ వైద్యశిభిరం విజయవంతం అయ్యింది. ఈ శిభిరాన్ని జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, స్థానిక సర్పంచ్ సరియం రాజమ్మ,





ఎంపీపీ రేసులక్ష్మిలు ప్రారంభించారు. ఈ వైద్యశిభిరంలో ప్రముఖ వైద్యనిపుణులు డా.వెంకటేశ్వరరావు పాల్గొని ఆయుష్, హోమియో, ఆయుర్వేదం వైద్యంపట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయుర్వేదిక్ వైద్యులు రాజేష్, ఉషారాణి, యునాని వైద్యులు డా.సుధాకర్, ప్రకృతి వైద్యురాలు డా.జ్యోతి, రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి ప్రతినిధి కమలారాజశేఖర్, లయన్స్ క్లబ్ అద్యక్షులు పూర్ణచందర్‌రావు, గట్టు వెంకటాచారి, రంగారెడ్డి, జీ.నాగేశ్వరరావు, పీటీడీహెచ్‌డీపీపీ పిలకా నాగేందర్‌రెడ్డి, అర్చకులు రాజగోపాలాచార్యులు, ఆర్టీసీ నుండి సీ.వెంకటేశ్వరరావు, లక్ష్మీనగరం గ్రామస్తులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**-పిలకా నాగేందర్‌రెడ్డికి సన్మానం**

లక్ష్మీనగరం గ్రామంలో సోమవారం నిర్వహించిన వైద్యశిభిరం విజయవంతం అవ్వడానికి అన్ని విధాల సహకరించిన టీటీడీ హెచ్‌డీపీపీ పిలకా నాగేందర్‌రెడ్డిని వికాస తరంగిణి, లయన్స్‌క్లబ్, ఆయుష్ డిపార్టుమెంట్ ప్రతినిధులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్బంగా పలువురు వైద్యులను కూడా సన్మానించారు.



# టెలీ మెడిసిన్, ఈ-సంజీవని బృందం పర్యవేక్షణ

*మధిర, నవంబర్ 7, ప్రభాతవార్త :* రాష్ట్ర టెలీ మెడిసిన్, ఈ-సంజీవని వైద్య బృందం మధిర మండలంలో సోమవారం పర్యటించారు. రాష్ట్ర ఆరోగ్య బృందం డా॥ రజిని గుప్తా డిప్యూటీ డిఎంహెచ్వో డా॥ రాంబాబు, ఈ సంజీవ్ నీ రీజనల్ మేనేజర్ బి వెంకట్ తదితరులు దెందుకూరు పీహెచ్సి పరిధిలో మడుపల్లి మహాదేవపురం దెందుకూరు, మధిర 2పరిధిలో ఎస్సీ కాలనీ పార్క్ వదనద ఉన్న హెల్త్ సబ్ సెంటర్లను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా॥ రజని గుప్తా



మాట్లాడుతూ... టెలీ మెడిసిన్ ఈ సంరజీవనీ టార్గెట్ పైన చూపించిన హెల్త్ సబ్ సెంటర్లు టార్గెట్ తక్కువ నమోదవుతుండడంపై ఎఎన్ఎంలు, సూపర్వైజర్స్ ను, వైద్య అధికారులను పలు ప్రశ్నలు సంధించి వివరాలను సేకరించారు. నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా ఎన్సిడి ప్రోగ్రామ్ అధికారి డా॥ కోటిరత్నం, పీహెచ్సి వైద్యులు డా॥ శశిధర్, జిల్లా ఎన్సిడీ కో ఆర్డినేటర్ సత్యనారాయణ, పీహెచ్ఎన్ గోలి రమాదేవి, హెచ్ఈవో ఎస్ గోవింద్, హెచ్వి బి కౌసల్య, హెచ్ఎస్ సుబ్బలక్ష్మీ, హెచ్ఎస్ కొండయ్య, పిహెచ్సి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# దెందుకూరు పీహెచ్సిని ఆకస్మికంగా సందర్శించిన జడ్పీ చైర్మన్

*మధిర, నవంబర్ 7, ప్రభాతవార్త :* మధిర మండలంలో దెందుకూరు గ్రామంలో ఉన్న పీహెచ్సీ సెంటర్ని జడ్పీ చైర్మన్ లింగాల కమల్రాజు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఉన్న వైద్య సిబ్బందితో మాట్లాడి రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న పేషెంట్స్ తో కూడా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అలానే ఓపి రిజిస్టర్, సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించారు. పీహెచ్సికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, కార్యదర్శి బొగ్గుల భాస్కర్రెడ్డి, అయిలూరి ఉమామహేష్వరరెడ్డి, దెందుకూరు టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అమిరినేని వెంకటేశ్వరరావు, కొల్లూరు శ్రీనివాసరావు,



గుర్రం భాస్కర్రావు, షైక్ గాలిబ్ సాహెబ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాశ్మీర మహాక్షేత్ర శివాలయం

# (అప్పయ్యస్వామి దేవాలయం)లో కార్తీక పౌర్ణమి పూజలు

### - కార్తీక శోభను సంతరించుకున్న దేవాలయాలు

*కల్లూరు, నవంబర్ 07, ప్రభాతవార్త* కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని మండల పరిధిలోని పుల్లయ్యబంజర్ శ్రీ కాశ్మీర మహాక్షేత్ర శివాలయం (అప్పయ్యస్వామి ఆలయం)తో పాటు కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లోని దేవాలయాలు కార్తీక శోభను సంతరించుకు న్నాయి. సోమవారం పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని, దీపాలు వెలిగించి జ్వాలాతోరణం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దీపాల యొక్క ప్రత్యేకత వలన ఎన్నో వరాలతో



ఎన్నో కోరికతలో దేవాలయాలకు వచ్చిన వారిక కోరికలు నెరవేరుతాయని భక్తుల ఆశతో తెల్లవారి నుంచే రాత్రి గం. 10.00ల వరకు దేవాలయాలు ప్రత్యేక పూజలతో భక్తులతో కిటకిటలాడాయి. కల్లూరులోని కనకగిరి శివాలయం రోడ్లో ఉన్న శివాలయంలో భక్తుల సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో జాబిశెట్టి శ్రీనివాసరావు, లక్కినేని



రఘు, పెద్దబోయిన మల్లేశ్వరరావు, శివాలయ చైర్మన్ శివ లీల కృష్ణ స్వామి, ఈఓ ఎస్వీడి ప్రసాద్, అర్చక బృందం సురేష్, కళ్యాణపు కొండలరావు, పెద్దబోయిన నారాయణరావు, వాసిని నారాయణరావు, కాకిత రామారావు తదితరులు పాల్గొన్నారు.

# 1008 దీపాలను వెలిగించిన భక్తులు

## రామకృష్ణాపురంలో కార్తీక పౌర్ణమి వేడుకలు

*కామేపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:* కామేపల్లి మండలం రామకృష్ణాపురంలోని సువర్చలా సహిత శ్రీ అభయాంజనేయులు స్వామి వారి ఆలయంలో సోమవారం రాత్రి కార్తీక దీపోత్సవాన్ని శ్రీ హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని భక్తులు, గ్రామస్తులు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో (1008) దీపాలను భక్తులు వెలిగించారు. ఆలయంలో



ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో దీపాల వెలుగులు అందర్నీ ఎంతగానో అలరిం చింది. పూలతో అలంకరించిన రంగురంగుల ముగ్గులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. శ్రీ



హనుమాన్ భక్తమండలి వారిని భక్తులు, గ్రామ స్తులు, ప్రజాప్రతినిధులు ప్రశంసించారు. ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల బాలికలు ధర్నా

*కామేపల్లి,నవంబరు 7 ప్రభాతవార్త:* కామేపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల బాలికలు సోమవారం ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. హెచ్ఎం డిఎస్ నాగేశ్వరావు ఆకస్మిక బదిలీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్దపెట్టున నినాదాలు చేస్తూ రహదారిపై ఆందోళన నిర్వహించారు. యధావిధిగా ఈ పాఠశాలలోనే నాగేశ్వరావును కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళనలను మరింత ఉధృతంచేస్తామని హెచ్చరించారు. ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరావును బదిలీ చేయడాన్ని నిరశిస్తూ గత మూడు రోజులుగా బాలికలు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ ఆందోళనలను నిర్వహిస్తున్నారు. వారి ఆందోళనకు విద్యార్థులు వారి తల్లిదండ్రులు సంపూర్ణ మద్దతును ప్రకటించారు. హెచ్ఎం డిఎస్ నాగేశ్వరావు ఆకస్మిక బదిలీని సత్వరమే రద్దు చేయాలని నాయకులు ఎన్వి రాకేష్, రాయల లక్ష్మయ్య, బోడ రాజేష్ నాయక్, గండు సాగర్ తదితరులు డిమాండ్ చేశారు.




## బోనకల్ పీహెచ్సి సందర్శించిన డా॥ రజనీగుప్తా



*బోనకల్, నవంబర్ 7, ప్రభాతవార్త :* బోనకల్ మండల పరిధిలోని పీహెచ్సిని ఈ సంజీవనీ, టెలిమెడిసిన్ రాష్ట్ర నోడల్ అధికారి డా7 రజనీగుప్తా సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా నోడల్ అధికారి డా॥య కోటిరత్నం సందర్శించి వైద్యాధికారి డా॥ టి శ్రీకాంత్తో సమావేశమై రోగులకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఇ సంజీవనీ టెలిమెడిసిన్ సేవలు గ్రామ స్థాయిలో ఎఎన్ఎమ్ ద్వారా పెంచాలని తెలిపారు. ఈ సేవలు రోజు ఉపయోగించుకునే విధంగా గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ వెంకట్, సత్యనారాయణ, సీహెచ్వో పి శ్రీనివాసరావు, డీఈవో నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## ఘనంగా రామిశెట్టి పుల్లయ్య 8వ వర్ధంతి

*ఎర్రుపాలెం, నవంబర్ 7, ప్రభాతవార్త :*



నైజాం పాలనకు ఎదురొడ్డి వారి తూటాలకు బలైపోయిన అమరవీరులను గుర్తు చేసుకుంటూ మధిర మాజీ సమితి అధ్యక్షులు స్వర్గీయ రామిశెట్టి పుల్లయ్య 8వ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని మీనవోలు గ్రామంలో పుల్లయ్య విగ్రహానికి సీపీఐ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ సర్పంచ్ మన్నె జానకిరామయ్య విగ్రహానికి, అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పొన్నం మాట్లాడుతూ.... మీనవోలు గ్రామంలో ఎర్రజెండా కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయడమే పుల్లయ్యకు మనమిచ్చె ఘనమైన నివాళి అని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య, శాఖ కార్యదర్శి షేక్ నాగుల్మీరా, కుర్ర వెంకటరామయ్య, రామిశెట్టి సురేష్, నందు ప్రభుదాస్, షేక్ మొహిద్దీన్, మేకల పుల్లయ్య, అంకాలరావు, గోపాలరావు, వుద్దండు సైదులు, సాయి, పాపారావు, నంద్రు శ్రీనివాసరావు, మన్నె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించిన గుప్తా

*కామేపల్లి,నవంబరు 7 ప్రభాతవార్త:*



కామేపల్లి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా పసుమర్తి వెంకట సత్యనారాయణ గుప్తా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపిడివోగా పనిచేస్తున్న షేక్ సిలార్సాహెబ్ మక్కా యాత్రకు సెలవుపై వెళ్లడంతో ఆయన స్థానంలో సూపరింటెండెంట్గా పనిచేస్తున్న పివిఎస్ఎన్ గుప్తాకు ఎంపిడివోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారివివి అప్పారావు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయన బాధ్యతలను స్వీకరించారు. మండల సమగ్ర అభివృద్ధికి, ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి, మెరుగైన మౌళిక సదుపాయాల కల్పనకు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలు చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించిన గుప్తాకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, మండల ప్రజలు, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.




# కూరా శ్రీధర్ ఆధ్వర్యంలో 6 అడుగుల అఖండ అగరబత్తి

కొత్తగూడెం టౌన్, నవంబర్ 7 - ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని ఎంజీరోడ్‌లో ఉన్న శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవాలయంలో కూరా శ్రీధర్ ఆధ్వర్యంలో సైకిల్ బ్రాండ్ వారి ఆరు అడుగుల ఆఖండ ఆరగబత్తిని ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ అఖండ అగరబత్తిని వెలిగించారు. ఈ సైకిల్ బ్రాండ్ అగరవత్తి నిరంతరంగా వెలుగుతుందని, మంచి సువాసనతో 24 గంటలు వెలుగుతుందన్నారు. అనంతరం ఎస్పీ ఆకాశదీపం, జ్వాలాతోరణం చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ టెంపుల్ ఈవో సులోచన దంపతులు, కూరా శ్రీధర్, కొయ్యడ నగేష్, తాటిపల్లి శంకర్‌బాబు దంపతులు, రాధాకృష్ణ అయ్యగారు, అర్చకులు, నరసయ్య, ఎస్‌కే హుసేన్, శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.



## కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయంలో పూజలు

పాల్వంచ, నవంబర్ 7 - ప్రభాతవార్త:



కార్తీక పౌర్ణమి సందర్భంగా డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు చేశారు. పాత పాల్వంచలోని చింతలచెరువు కట్ట వద్ద ఆత్మలింగేశ్వర స్వామి ఆలయంలో, అయ్యప్పస్వామి దేవాలయాల్లో జరిగిన ప్రత్యేక పూజల్లో కొత్వాల పాల్గొని పూజలు చేసి ఆలయ పూజారుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. పూజారులు బృందా వనం నరసింహమూర్తి, జితేందర్ శర్మ, మచ్చా నాగార్జున, బేతంశెట్టి విజయ్, గంగుల త్రిదేవ్, మల్లెల నాగేందర్, అశ్విని పాల్గొన్నారు.

## ఇందిరానగర్ పాఠశాలలో విద్యార్థులకు వ్యాక్సినేషన్

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 7 - ప్రభాతవార్త:



మండలంలోని ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వ్యాక్సినేషన్ వేశారు. ఈ నెల 7వ తేదీ నుంచి 19వ తేదీ వరకు బడిలో ఉన్న 5, 10వ తరగతి విద్యార్థులకు, బడిబయట ఉన్న పది నుంచి పదహారు సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వారికి ఈ వ్యాక్సిన్ వేస్తున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. డాక్టర్ నాగేంద్ర ప్రసాద్, డాక్టర్ నూరి, హెచ్ఎం జ్యోతిరాణి, శ్రీనగర్ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్, ఏఎన్ఎం శాంతిప్రియ, సత్యవతి, ఆశా అంజలి పాల్గొన్నారు.

## మృతుల కుటుంబానికి ఆర్థిక సాయం

కొత్తగూడెం, నవంబర్ 7 - ప్రభాతవార్త: మండలంలోని రుద్రంపూర్ గ్రామానికి చెందిన పాల్వాయి అరుణ్‌కుమార్ 2020 ఆగస్టు 15న రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అతని కుటుంబానికి ఆపద్బంధు పథకం ద్వారా రూ.50 వేలు నగదును కలెక్టర్ అనుదీప్ చేతుల మీదుగా మృతుడి తండ్రి దేవదాసుకు అందించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందుకు సంబంధించిన నగదును కలెక్టర్ ఆయనకు అందించారు. కలెక్టర్ సత్వర చర్యలు వల్ల ఆసరా కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న తమ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.



## అమరుల త్యాగాన్ని ఎత్తిపడదాం : నూపా భాస్కర్

ములకలపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త :



మండల కేంద్రమైన ములకలపల్లి సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అమరవీరుల సంస్మరణ సభలు సోమవారం నిర్వహించారు. ఈ సభల్లో మండల కార్యదర్శి కల్లూరు కిషోర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నూపా భాస్కర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమం దాదాపు వందేళ్ల చరిత్రకు దగ్గర అయిందని, ఎన్నో వ్యతిరేక పోరాటాలు, విద్యార్థి, యువజన, మహిళా రంగాల పోరాటాలను నిర్మించిందని గుర్తుచేశారు. ఈ పోరాటంలో వందలాది మంది తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి అమరులయ్యారన్నారు. అమరుల పోరాటాల జ్ఞాపకాలు, త్యాగాలు, చరిత్రను గుర్తుచేసుకోవడానికి నిర్వహించే ఈ అమరవీరుల సంస్మరణ సభలను గ్రామాల్లో నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్, తిమ్మంపేట ఎంపీటీసీ నూపా సరోజిని, పాత గంగారం ఎంపీటీసీ మడకం విజయ, పీవోడబ్ల్యు డివిజన్ కార్యదర్శి కొర్సా రామకృష్ణ, పౌర హక్కుల జిల్లా నాయకులు బండారు నాగేంద్రబాబు, మండల కమిటీసభ్యులు ఎర్రగొర్ల రామారావు, నగేష్, వెంకటేశ్వర్లు, లక్ష్మణరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పలు సమస్యలపై కలెక్టర్‌కు వినతి

కొత్తగూడెం, నవంబర్ 7 - ప్రభాతవార్త: పట్టణంలో నెలకొన్న పలు సమస్యలపై బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌కు అందించారు. హెడ్డాఫీస్ వద్ద షాదీఖానా స్థలాన్ని కబ్జా చేసి అక్రమ మార్గంలో ఇంటి నంబర్ పొందిన కల్లోజు సునీత రాణిపై అదే విధంగా ఆమెకు సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలని, పాల్వంచ పట్టణంలోని వెంకటేశ్వరహిల్స్ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని, పాల్వంచ మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామ పాలక పక్షం రెండు సంవత్సరాలుగా గ్రామసభ నిర్వహించకుండా పాలకవర్గ సభ్యులు పాల్పడుతున్న అవినీతిపై విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి, మాలోత్ వీరు నాయక్, వంశీలు పాల్గొన్నారు.



## సీనియర్ సిటిజన్స్‌కు ఒంటరితనం శాపం కారాదు

కొత్తగూడెం లీగల్, నవంబర్ 7 - ప్రభాతవార్త:




మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కొత్తగూడెం ఆధ్వర్యంలో సోమవారం రైటర్‌బస్తీలో ఉన్న శ్రీ సత్యసాయి సమాజ సేవ ట్రస్టులో న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నర్విహజంచారు. కొత్తగూడెం మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జి నీరజ మాట్లాడుతూ... సీనియర్ సిటిజన్స్ శేష జీవితాన్ని ఆహ్లాదకరంగా గడపాలని, అందుకు ఒంటరితనాన్ని జయించాలని, తద్వారా మానసికంగా ధృఢంగా ఉంటారని న్యాయమూర్తి తెలిపారు. వృద్ధాప్యం శాపం కాదని దైవ సందర్శన, పుస్తక పథనం ద్వారా మానసిక పరిపుష్టిని పెంపొందించుకోవాలని అన్నారు. బార్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాద్‌రావు, సాధిక్‌పాషా, తోట మల్లేశ్వరరావు, మెండు రాజమల్లు, లావణ్య పాల్గొన్నారు.

## సోయం కుటుంబాన్ని పరామర్శించిన తాటి

ములకలపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త :



మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామానికి చెందిన సోయం గోవిందరావు, బుల్లెమ్మ దంపతుల కుమారుడు సున్నం రాంబాబు పెద్ద అల్లుడు సోయం ప్రవీణ్‌కుమార్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు తాటి వెంకటేశ్వర్లు సోమవారం పరామర్శించారు. అనంతరం కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు పేటేటి నర్సింహారావు, నాయకులు కొప్పుల రాంబాబు, సోయం చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

కొత్తగూడెం, నవంబర్ 7 - ప్రభాతవార్త:



ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల పేదలకు విద్య, ఉపాధి రంగాల్లో అమలయ్యే 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు చట్టబద్ధమే అని సుప్రీకోర్టు సోమవారం తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు పట్ల జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా హర్షం వ్యక్తం చేశారు. 103వ రాజ్యాంగ సవరణ ద్వారా 2019లో కేంద్రం తీసుకొచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు చెల్లుబాటును సవాల్ చేస్తూ రాజ్యాంగ మౌలిక స్వరూపానికి ఇది వ్యతిరేకమని కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారని, తీర్పు ఆధారంగా ఈడబ్ల్యూఎస్‌పై ఉన్న ఉత్కంఠత తొలగిపోయిందన్నారు.

# బంక్‌లో గోల్‌మాల్ గోవిందా...

**- పెట్రోల్ కొట్టించాలంటేనే వణుకు పుట్టిస్తున్న గూడెం బంకులు**

**- పలుమార్లు వివాదాల్లోకి వస్తున్న పోస్టాఫీస్ బంక్**

**- తప్పును కప్పిపుచ్చాలని ప్రయత్నించిన యజమాని**

**- మొద్దునిద్రలో సంబంధిత అధికారులు**



*కొత్తగూడెం టౌన్, నవంబర్ 7 - ప్రభాతవార్త:*

'ప్రస్తుత ఆధునిక యుగంలో టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుతోంది... దానికి తోడు వినియోగదారుడు ఈ టెక్నాలజీ వల్ల నిలువునా మోసానికి గురవుతూనే ఉన్నాడు... అసలు తాను మోసపోయానన్న విషయాన్ని గుర్తించలేనంతగా టెక్నాలజీ తయారైంది. ఇక ఈ టెక్నాలజీని సక్రమంగా వినియోగించే వారు ఒకరైతే... ఆ టెక్నాలజీని అడ్డుపెట్టుకొని వక్రమార్గంలో వినియోగించి డబ్బులు సొమ్ము చేసుకునే వారు మరోకరు... ఎక్కువగా పెట్రోల్ బంకుల్లోనే గోల్‌మాల్ జరుగుతోంది. పెట్రోల్ పోయకపోయినా ఆటోమేటిక్‌గా నంబర్లు పడుతూ వారు ఎంత పెట్రోల్ అడిగారో అంతకు సగం కూడా పెట్రోల్ రావడం లేదు. ఎవరైనా చూస్తే మాత్రం స్క్రీన్‌పై నంబర్లు డిసిప్లే అవుతూనే ఉంటాయి. కానీ బండిలో మాత్రం పెట్రోల్ రావడం లేదంటూ పలువురు వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. అసలే పెట్రోల్ ధరలు రోజురోజుకు పెరుగుతున్న తరుణంలో సామాన్య ప్రజలపై మరింత భారం పడుతుంటే ఇవేమీ చాలవన్నట్లు పెట్రోల్ బంకుల యాజమాన్యాలు వినియోగదారులను నిలువుదోపిడి చేస్తున్నాయి. వంద రూపాయల పెట్రోల్ కొట్టించి 20 కిలోమీటర్లు కూడా వెళ్లకుండానే పెట్రోల్ అయిపోతుందని, అసలు ఏం జరుగుతుందో కూడా గుర్తించలేనంతగా వినియోగదారులను మోసం చేస్తున్న పెట్రోల్ బంక్‌లపై సంబంధిత అధికారులు చర్యాలు తీసుకోవాలంటూ ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.




**- బంక్‌లో గోల్‌మాల్ గోవిందా...**

జిల్లాకేంద్రమైన కొత్తగూడెంలోని పోస్టాపీస్ సెంటర్‌లో ఉన్న హెచ్‌పీ పెట్రోల్ బంకులో శనివారం రాత్రి పట్టణానికి చెందిన బానోత్ వీరూనాయక్ అనే వినియోగదారుడు తన ద్విచక్రవాహనంలో రూ.250 పెట్రోల్ కొట్టించేందుకు వచ్చాడు. అయితే తాను రూ.250 పెట్రోల్ కొట్టమని చెప్పగా బంకులో పనిచేస్తున్న వ్యక్తి రూ.250 అని ఫీడ్ చేశాడు. అదే సమయంలో మరో వ్యక్తి అక్కడికి వచ్చి డబ్బులు తీసుకొని సదరు వినియోగదారుడితో మాటలు కలిపాడు. ఒక్క నిమిషం తరువాత వీరూనాయక్ వెనక్కి తిరిగి చూడగా స్క్రీన్‌పై రూ.150 వరకు దాటిపోయింది. అయితే తన బండిలో పెట్రోల్ కొట్టి ఉంటాడులే అనుకొని తరువాత చూడగా రూ.250 పెట్రోల్ అయిపోయిందని చెప్పాడు. వెంటనే తన బండి తీసుకొని బయటికి రాగానే బండి ఆగిపోయింది. అదేంటి ఇప్పుడే పెట్రోల్ కొట్టించాను కదా.. ఎందుకిలా జరుగుతుంది... అసలు పెట్రోల్ ఉన్నా బండి ఎందుకు నడవటం లేదు. ఏమైనా ప్రాబ్లం వచ్చిందా అని కొద్దిసేపు చూసిన తరువాత పెట్రోల్ ట్యాంక్ ఓపెన్ చేయగా అందులో పెట్రోల్ లేదు. ఒక్కసారిగా షాక్ అయ్యాడు. ఇప్పుడే కొట్టించిన పెట్రోల్ ఎలా మాయమైందని, ఎక్కడైనా లీకవుతుందా అని చూశాడు. ఎక్కడా ఎలాంటి సమస్య కనపడలేదు. దీంతో వెంటనే వెనక్కి తిరిగి బంకులోకి వెళ్లాడు. సిబ్బందిని నిలదీశాడు. తాము పెట్రోల్ కొట్టామని చెప్పారు. అయితే మీరు కొట్టిన పెట్రోల్ నా బండిలో లేదు.. ఏమై పోయిందని వాగ్వాదానికి దిగాడు. బంక్ సూపర్‌వైజర్‌తో మాట్లాడగా ఆయన కూడా తమ తప్పును కప్పి పుచ్చేందుకు ప్రయత్నించారు. అయితే సీసీ ఫుటేజ్ చూపించాలని డిమాండ్ చేయగా నెట్‌వర్క్ లేదని, రేపు రమ్మని చెప్పాడు. అయితే ఆదివారం నాడు సదరు వినియోగదారుడు పెట్రోల్ బంక్‌కు వెళ్లి చూడగా ఆ సీసీటీవీ ఫుటేజ్‌లో తనకు రూ.250 పెట్రోల్ కొట్టనట్లుగా నిర్ధారణ అయింది.

**- పలుమార్లు వివాదాల్లోకి వస్తున్న పోస్టాఫీస్ బంక్**

ఇదేదో తొలిసారి అనుకుంటే పొరపాటేనండి... ఎందుకంటే పోస్టాఫీస్ సెంటర్‌లో ఉన్న పెట్రోల్ బంక్‌లో జరుగుతున్న గోల్‌మాల్ గురించి అందరికీ తెలిసిందే. ఇప్పటికే చాలాసార్లు ఇలా జరిగింది. డ్యూటీలు ముగించుకొని ఇళ్లకు వెళ్లే వారు ఆదరా బాదరాగా తమ బైక్‌లలో పెట్రోల్ కొట్టించుకొని వెళ్లిపోతుంటారు. ఇంటికి వెళ్లాలనే తొందరలో పెట్రోల్ కొడుతున్నాడో లేదో అని కూడా గమనించడం లేదు. ఇదే అదునుగా భావించిన సిబ్బంది మాత్రం తాము అడిగిన దాని కంటే తక్కువ పెట్రోల్ కొడుతూ స్క్రీన్‌పైన మాత్రం కరెక్టుగా కొట్టినట్లు చూపిస్తున్నారు. ఏదైనా నెట్‌వర్క్ సమస్య ఉంటే ఒకసారి, రెండుసార్లు జరుగుతుంది. కానీ ప్రతీ సారీ ఇలానే జరుగుతుందంటే ఇది ఖచ్చితంగా కావాలని చేస్తున్న పనే అని పలువురు చెప్తున్నారు. అసలు యాజమాన్యానికి తెలియకుండా సిబ్బంది ఇలా చేయరు. వారికి అంత ధైర్యం కూడా ఉండదు. యాజమాన్యమే ఇలా ఆటోమేటిక్‌గా సెట్ చేసివారు పెట్రోల్ కొట్టినా కొట్టకపోయినా నంబర్లు డిసిప్లే అయ్యేలా సెట్ చేశారో ఏమో కానీ అడిగిన పెట్రోల్ కంటే తక్కువగానే కొడుతున్నారు. అందుకనే చాలా మంది బాటిళ్లలోనే పెట్రోల్ పోయించుకుంటున్నారు. అసలు పోస్టాఫీస్ పెట్రోల్ బంక్‌లో జరుగుతున్న పెట్రోల్ గోల్‌మాల్ గురించి అధికారులకు తెలిసినా ఎవరూ పట్టించుకోవడం లేదంటూ వినియోగదారులు ఆరోపిస్తున్నారు.

**- మొద్దునిద్రలో సంబంధిత అధికారులు**

ఇదేదో మారుమూల ప్రాంతంలో... లేదా రూరల్ ఏరియాలో ఉండే పెట్రోల్ బంక్ కాదు... జిల్లాకేంద్రం నడిబొడ్డున పోస్టాఫీస్ సెంటర్‌లో ప్రకాశంస్టేడియం ఎదురుగా ఉన్న హెచ్‌పీ పెట్రోల్ బంక్. ఇక్కడ గోల్‌మాల్ గోవిందా అంటూ వినియోగదారులను మోసం చేస్తున్న అంశంపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదంటూ పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు పట్టణంలోని అన్ని బంకులను తనిఖీ చేస్తే అసలు వాస్తవాలు బయటపడే అవకాశం లేకపోలేదు. అసలు జిల్లాకేంద్రంలో ఉన్న బంకులనే అధికారులు పట్టించుకోవడం లేదంటే ఇక రూరల్ ఏరియాల్లో ఉండే బంకులపై వారి పర్యవేక్షణ అస్సలుండదని, అయినా అధికారులకు బంకుల యాజమాన్యాలు ఏమైనా లంచం ఇస్తున్నారేమో... అందుకనే వారు తనిఖీలు చేయడం లేదంటూ ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెట్రోల్ బంక్‌కు పదడుగుల దూరంలోనే వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఉంది. అయినా తమకేమీ కాదన్నట్లుగా దర్జాగా గోల్‌మాల్ చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నా చర్యలు తీసుకోవడంలో అధికారులు మొద్దునిద్ర వీడాలని ప్రజలు కోరుతున్నారు.

**- తప్పును కప్పిపుచ్చాలని ప్రయత్నించిన యజమాని**

అసలు తమ వద్ద ఎలాంటి తప్పు జరగడం లేదు... మీరు చెప్పేది మొత్తం రాంగ్ అంటూ వాదించిన బంక్ యజమాని... సీసీ టీవీ ఫుటేజ్ చూసిన తరువాత నోటమాట రాలేదు. అయినా మా బంక్‌లో ఇలాంటివేమీ జరగవు అంటూ చెప్పిన వ్యక్తి మీ వద్దనే తప్పు జరిగిందని దబాయించిన తీరు చూస్తుంటే తమ వద్ద తప్పు జరుగుతున్నా కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేసినట్లు అర్ధమవుతోంది. అసలు పెట్రోల్ బంక్ యాజమాన్యానికి తెలియకుండా ఇంత గోల్‌మాల్ జరుగుతుందా... వారు చెప్పడం వల్లనే సిబ్బంది చేస్తారని... యాజమాన్యానికి తెలియకుండా సిబ్బంది చేయలేరు కదా అంటూ పలువురు చెప్తున్నారు. సీసీటీవీ ఫుటేజ్ చూసిన తరువాత... తప్పు జరిగిందని.. ఎవడైతే ఇలా చేశాడో ఆ వ్యక్తిని తమ వద్ద నుంచి తొలగిస్తామని, అలాంటి వాడిని పనిలో ఉంచమని చెప్పారు.






## చెరిపల్లి మోహన్ మృతికి సంతాపం

*కొత్తగూడెం, నవంబర్ 7 - ప్రభాతవార్త:*



తెరాస, టీబీజీకేఎస్ నాయకుడు చెరిపల్లి మోహన్ మరణం ఎంతో విచారకరమని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అన్నారు. ధన్‌బాద్‌లో మోహన్ మృతదేహాన్ని ఆయన సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనారోగ్యంతో గత కొన్ని రోజులుగా హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న ఆయన ఆదివారం రాత్రి మృతి చెందారని, ఆయన మృతి తీరని లోటని అన్నారు. నివాళులర్పించిన వారిలో 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, కూసన వీరభద్రం, గోపు కుమారస్వామి, మురాద్, విప్లవ్‌రెడ్డి, చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, ఎండి సత్తార్‌పాషా, శనిగరపు కుమార్, సకినాల సమ్మయ్య, శేఖర్‌బాబు, గడప రాజయ్య, జోసెఫ్, వసంత్‌కుమార్, చిరంజీవి, అశోక్‌లు ఉన్నారు.

## చెరిపల్లి మోహన్ మృతికి చైర్‌పర్సన్ సంతాపం

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 7 - ప్రభాతవార్త:*



నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ దంపతులు

ధన్‌బాద్‌లో చెరిపల్లి నాగరాజు సోదరుడు చెరిపల్లి మోహన్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, కాపుకృష్ణ దంపతులు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి వెంట కూసన వీరభద్రం, మురాద్, గోపు కుమార్, రాజశేఖర్, భీముడు, జోసెఫ్, కుమారస్వామి, శ్రీనివాస్, అశోక్, కొల్ల రమేష్, నక్కా శ్రీణివాస్, రాజేశ్వరరావు, గౌస్, ఖాజా, ప్రకాష్‌లు ఉన్నారు.

## దివ్యాంగుడికి దళితబంధును అందజేసిన ఎమ్మెల్యే

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 7 - ప్రభాతవార్త:*



మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డులో పేద దళిత దివ్యాంగుడికి దళితబంధు రూ.10 లక్షల చెక్కును ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మంజూరు చేయించారు. సోమవారం దివ్యాంగుడికి చెక్కును అందించారు. దీంతో సదరు దివ్యాంగుడి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, కౌన్సిలర్లు అంబుల వేణు, కోలాపురి ధర్మరాజు, వేముల ప్రసాద్, బండి నరసింహా, స్థానిక టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో లోపించిన పారిశుధ్యం

**-అస్తవ్యస్తంగా బాలికల టాయిలెట్స్**
**-అలంకార ప్రాయంగా మరుగుదొడ్డి**
**-ఎంపిడిఓ ఆకస్మిక పరిశీలన**
**-మన ఊరు-మన బడితోనైనా బాగుపడేనా..?**





**కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 7**

తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తామని తెలుపుతూ నిదులు విడుదల చేస్తున్న క్రమంలో కారేపల్లి ప్రభుత్వ పాఠశాలను పరిశీలిస్తే అధ్వాన్నంగా మారిన పారిశుద్య లోపం లక్షలు ఖర్చు పెట్టి కట్టిన మరుగుదొడ్డి నిరుపయోగం, టాయిలెట్స్ ముందు అపరిశుభ్రత తాండివిస్తుంది. పాఠశాల ప్రదానోపాధ్యాయులు పటి ంచుకుంటున్నారా లేదా అనేది పాఠశాల పరిసరాలను చూస్తే అర్ధమౌతుంది. మరమ్మత్తులు చేయకపోవడంతో పాటు పిచ్చిమొక్కలతో ఇబ్బందికరంగా మారిందనడానికి నిదర్శనం, దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. కారేపల్లిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొన్నేళ్లుగా నడుస్తుంది. పాఠశాలలో ప్రస్తుతం 270మందికిపైగా విద్యార్దులు విద్యను అబ్యసిస్తున్నారు. సరైన మౌలిక వసతులు లేకపోవడంతో పాటు గతంలో ఉన్న వాటిని సక్రమంగా వినియోగించుకోకపోవడం విద్యార్దులకు ఇబ్బందికరంగా మారింది. ప్రధానంగా బాలికల టాయిలెట్స్ పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. నాపికిన్స్, చెత్త చెదారంతోపాటు టాయిలెట్‌ను క్లీనింగ్‌చేయకపోవడం విద్యారు ్దల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పారిశుద్యం లోపంపై పాఠశాల ప్రధానోపాద్యాయులు సైతం సరైన చర్యలు తీసుకుంటున్నట్లు కనిపించటం లేదు. ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ కోసం సా ్కవెంజర్లు లేకపోవడం కూడా ప్రధాన సమస్యగా మారింది. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల పరిశుధ్య నిర్వహణ బాద్యతలను స్తానిక పంచాయతీలకు అప్పగించారు. అసలే పంచాయతీల్లో పారిశుదా ్యన్ని పట్టించుకోని పంచాయతీ ఇక పాఠశాలల్లో పరిశుభ్రత గురించి ఏం పట్టించుకుంటారని పలువురు పేర్కొంటున్నారు ఇది ఇలా ఉంటే పంచాయతీ సిబ్బంది ఎంపిడివో, విలేకరులు వస్తున్న క్రమంలోనే పాఠశాల ముందు శుభ్రం చేయడం గమనార్హం. ఇకపోతే నాలుగేళ్ల క్రితం రూ. 5లక్షల వ్యయంతో పాఠశాల ఆవరణలో బాలికల మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేసారు. దానిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవడంలో విఫలం కావటంతో నేడు టాయిలెట్ల సమస ్య తీవ్రంగా మారింది. సోమవారం ఎంపిడివో చంద్రశేఖర్, ఎస్ఐ పి రామారావులు పాఠశాల పరిసరాలను ఆకస్మికంగా పరిశీలించారు. తరగతి గదుల పక్కన చెత్త చెదారం, పైపులైను లీకేజి, నిరుపయోగంగా మారిన మరుగుదొడ్డి పరిశీలించారు. మన ఊరు-మన బడి కార్యక్రమం కింద ఈ పాఠశాల ఎంపిక కావడంతో మరమ్మత్తులకు సంబంధించి తక్షణమే ప్రతిపాదనలు తయారుచేసి పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఐటిడిఎ ఎఇ మహేందర్‌కు పనులకు సంబందించి ప్రతిపాదనలను సమర్పించటంతోపాటు పనులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు అదేవిధంగా పాఠశాల చుట్టూ నెలకొన్న చెత్త చెదారాన్ని రెండు రోజుల్లో పూర్తిగా శుభ్రం చేయాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు

**కాంపౌండ్ వాల్ ప్రధాన సమస్య**

ప్రభుత్వ పాఠశాలకు సంబందించి కాంపౌండ్‌వాల్ లేకపోవడంతో ఆకతాయిలు, మందుబాబులు సెలవు దినాలు, రాత్రి సమయాల్లో పాఠశాలల గదుల తలుపులు పగుల కొట్టి మద్యం సేవించటంతోపాటు అపరిశుభ్రంగా తయారుచేస్తున్నారు. కాగా మన ఊరు-మన బడి కార్యక్రమంలో పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి నిదులు మంజూరి అయ్యాయి. అయితే ప్రహరీ గోడ ఏర్పాటుకు సంబందించి గతంలో నెలకొన్న వివాదం క్రమంలో ఎంఆర్వోతో మాట్లాడి ప్రహరీగోడ నిర్మాణపనులు చేపట్టేవిధంగా చర్యలు తీసుకుంటామని ఎంపిడివో తెలిపారు. అనంతరం విద్యార్దులతో మాట్లాడుతూ విద్యార్దులు శ్రద్దగా చదువుకుని



## క్రమ శిక్షణతో కష్టపడి ఉద్యోగం పొందాలి

**మణుగూరు ఏరియాలో శారీరక ధారుడ్య ఉచిత శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్7ః**

క్రమశిక్షణతో కష్టపడి ఆత్మవిశ్వాసంతో శిక్షణను పూర్తి చేసుకుని పోలీసు శాఖలో ఉద్యోగం పొందాలని, తల్లిదండ్రులకు సింగరేణి సంస్థ యాజమాన్యానికి మంచి పేరు తీసుకురావాలని మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియం నందు పోలీసు రిక్రూట్‌మెంట్ ర్యాలీలో ప్రాథమిక పరీక్షలో ఎంపికైన అభ్యర్ధులకు శారీరక ధారుడ్య, రాత పరీక్షల కోసం ఉచిత శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ యాజమాన్యం సామాజిక బాధ్యతగా లక్షలాది రూపాయలు వెచ్చిస్తూ పరిసర ప్రాంతాల అభివృద్ధితోపాటు అనేక రకాల కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగానే పోలీసు శాఖలో ఉద్యోగం పొందేందుకు అవసరమైన శిక్షణ అర్హత కలిగిన అభ్యర్ధులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సింగరేణి ఉద్యోగుల, మాజీ సింగరేణి ఉద్యోగుల పిల్లలు, స్థానిక భూ నిర్వాసితులు, పరిసర గ్రామాల యువతకు ఉచిత శిక్షణ ఇచ్చేందుకు శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, డీజీఎం(పర్సనల్) సలగల రమేష్, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, వెల్ఫేర్ ఆఫీసర్ నరేష్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ జాన్‌వెస్లీ తదితరులు పాల్గొన్నారు.



# పోడు సర్వేకు ఆటంకం కలిగించొద్దు

**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**



**కొత్తగూడెం, నవంబర్ 7 – ప్రభాతవార్త:**

పోడు సర్వే ప్రక్రియ ఆటంకం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోడు సర్వే ప్రక్రియపై రెవెన్యూ, పోలీస్, అటవీ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆడవుల సంరక్షణ చర్యలతో పాటు ప్రత్యామ్నాయంగా పోడు సర్వే ప్రక్రియ నిరాటంకంగా జరగాలని, పోడు సర్వే ప్రక్రియ ఎంతో ప్రధానమైందని, ఈ నెల 25వ తేదీలోగా పూర్తి చేయాలని అన్నారు. మండల స్థాయిలో తహసీల్దార్లు సర్వే ప్రక్రియను పర్యవేక్షణ చేయాలని, జిల్లాలో 332 గ్రామ పంచాయతీలు, 726 హ్యాబిటేషన్లలో పోడు సర్వే కోసం అటవీ, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ సిబ్బందితో 305 టీములు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 83,663 క్లైయిమ్స్ వచ్చాయని, వాటిలో 45,682 క్లైయిమ్స్ విచారణ ప్రక్రియ పూర్తి కాగా 37,981 క్లైయిమ్స్ విచారణ నిర్వహించాల్సి ఉన్నట్లు చెప్పారు. 2,99,477.79 ఎకరాలు సర్వే చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 1,13,218.86 ఎకరాలు సర్వే పూర్తి అయిందని, మిగిలిన 1,86,258.93 ఎకరాలు సర్వే ప్రక్రియను ఈ నెల 25వ తేదీ వరకు పూర్తి చేయాలన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ వ్యత్యాసం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ వినీత్, జిల్లా అటవీ అధికారి రంజిత్ నాయక్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజు, ఇల్లెందు ఎఫ్‌డీవో నీరజ్‌కుమార్, డీఆర్‌వో అశోక చక్రవర్తి, కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లెందు, మణుగూరు డీఎస్పీలు, కొత్తగూడెం, భద్రాచలం, పాల్వంచ, ఎఫ్‌డీవోలు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలపై రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు

**-శిక్షణ తరగతులకు హాజరుకానున్న బిజేపీ జాతీయ నాయకులు**
**-కిసాన్‌మోర్చా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి**



**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలో నవంబర్ 9,10,11 తేదీలలో భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం చేరువలో గల రాఘవ నిలయంలో భారతీయ జనతా పార్టీ కిసాన్‌మోర్చా రాష్ట్ర స్థాయి శిక్షణ తరగుతుల జరగునున్నట్లు కిసాన్‌మోర్చా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక రాఘవ నిలయం (రెడ్డిసత్రం) నందు భద్రాద్రికొత్తగూడెం జిల్లా, భద్రాచలం బిజేపీ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తల సమక్షంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... మూడు రోజులు నిర్వహించే ఈ శిక్షణ తరగతులకు కిసాన్ మోర్చా జాతీయ అధ్యక్షులు మరియు ఆగ్రా పార్లమెంట్ సభ్యులు చాహార్, భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండిసంజయ్, జాతీయ పార్టీ కార్యదర్శి సర్యకుమార్‌లు రానున్నారని తెలియజేశారు. ఈ తరగతులలో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ రైతుల కొరకు, వ్యవసాయ రంగం అభివృద్ధికై ప్రవేశపెట్టిన పథకాలపై అవగాహన, పార్టీ సంస్థాగల్ అంశాలపై అవగాహన, తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమ కార్యాచరణ, రచన, ఇతర అంశాలపై అవగాహనకై ఈ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ములుగు ఇంచార్జ్, మాజీ జిల్లా అద్యక్షులు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన్న సీతారామరాజు, యెర్రంరాజుబెహరా, సీతారాంనాయక్, శ్రీనివాస్ ఐకార్ బోర్డ్ సభ్యులు, ముస్కు శ్రీనివాస్‌రెడ్డి, చిలుకూరి రమేష్, ఏనుగుల వెంకటరెడ్డి, బిజ్జం శ్రీనివాస్‌రెడ్డి, బిజేపీ భద్రాచలం మండల అధ్యక్షులు రామ్మోహన్‌రావు, జిల్లా కార్యదర్శి నాగబాబు, కోటేశ్వరి, శ్రీనివాస్‌గౌడ్, చంద్రశేఖర్, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అడవులు, ప్లాంటేషన్లను నరికిన వారిపై కఠిన చర్యలు

**- ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్**

**కొత్తగూడెం, నవంబర్ 7 – ప్రభాతవార్త:**



పోడు భూముల సర్వే జరుగుతున్న క్రమంలో వేలాది మంది గిరిజనుల్లో కొత్త ఆశలు చిగురించాయి. ఇదే అదునుగా కొందరు అత్యాశతో కొత్తగా అడవులను, ప్లాంటేషన్లను నరుకుతున్నాయని అన్నారు. ఇటీవల చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో కంపగూడెం, రావికంపాడు, పెనగడప గ్రామాల్లో కొంతమంది ప్లాంటేషనర్లలో మొక్కలు నరికివేశారని, వెంటనే మండల స్థాయి టీమ్‌లు అప్రమత్తమై ఆయా గ్రామాల్లో కొంతమంది ప్లాంటేషన్లలో మొక్కలు నకిరివేశారని, ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అనుదీప్ ఆదేశాలు జారీ చేశారు. ప్లాంటేషన్లు, అడవులను నరికినందుకు గాను అటవీ, పోలీసు శాఖలు కేసులను నమోదు చేశాయని, పోడు భూముల సర్వే ప్రశాంతంగా జరుగుతున్న తరుణంలో ఇలాంటి చట్ట వ్యతిరేకమైన పనులు జరగటాన్ని జిల్లా యంత్రాంగం సీరియస్‌గా తీసుకుందన్నారు. ప్లాంటేషన్లు నరికిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

# ఐక్య పోరాటాలకు సిద్ధం కండి

**-రవాణా రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**
**-మోటార్ వాహనాల చట్టాన్ని కార్మికులకు అనుకూలంగా సవరించాలి**
**-ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మయ్య డిమాండ్**

ప్రభాతవార్త నవంబర్ 7, ఖమ్మం: రవాణా రంగం లేకుండా ఈ సమాజాన్ని ఊహించడమే సాధ్యం కాదని, ప్రజా జీవనంఓ మమేకమై స్వయం ఉపాధితో రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులందరూ తమ సమస్యల పరిష్కారం కోసం సమరశీల ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని అఖిల భారత రోడ్డు రవాణా కార్మికుల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి రావినూతన లక్ష్మయ్య పిలుపునిచ్చారు. సోమవారం ఖమ్మంలోని మంచికంటి సమావేశ మందిరంలో తుమ్మ విష్ణువర్ధన్ అధ్యక్షతన ఏర్పాటైన తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్‌టీడబ్ల్యూ



ఎఫ్-సిఐటియు) తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలో ఆర్.లక్ష్మయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహాసభ ప్రారంభం సూచకంగా రాష్ట్ర అధ్యక్షులు ఎం. సాయిబాబు యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. అమరవీరుల స్థూపానికి హాజరైన ప్రతినిధులు అందరూ నివాళులర్పించారు. జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మయ్య మహాసభలో ప్రారంభోపన్యాసం చేస్తూ కోవిడ్ మహమ్మారి కాలంలో లాక్‌డౌన్ పేరుతో అందరూ ఇండ్లకే పరిమితమైతే ఒక్క రవాణా రంగ కార్మికులు మాత్రమే ప్రాణాలకు తెగించి నిత్యావసర సరుకులు, మందులు అందించడానికి రోడ్డు మీదకు వచ్చి పనిచేశారని అభినందించారు. ఒక్కరోజు రవాణా రంగం స్తంభించిపోతే జరిగిన నష్టమేమిటో పాలక ప్రభుత్వాలు గమనించాలన్నారు. ప్రజలకు కనీస అవసరాలు, భద్రతా అందిస్తూ సేవా రంగంలో పనిచేస్తున్న రవాణా రంగ కార్మికుల సంక్షేమ కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రవాణా రంగాన్ని కుదేలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహనా చట్టాన్ని సవరించిందని ఆరోపించారు. రవాణా రంగంఓ ప్రత్యామ్నాయ విధానాల సాధన కోసం ఊబర్ వంటి సంస్థలకు ప్రత్యామ్నాయ విధానాల అధ్యయనం చేయడం కోసం మోటార్ వాహనాల చట్టాన్ని కార్మికులకు అనుకూలంగా సవరించడం కోసం కార్మికులు పోరాడాలన్నారు. 2024లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల అజెండాతో రవాణా రంగ కార్మికుల్లో చైతన్యం కలిగించి మనోధైర్యం కలిగించే విధంగా పోరాటాల రూపకల్పన చేయాలని, విప్లవ పోరాటాల గడ్డ ఖమ్మంలో జరుగుతున్న రాష్ట్ర మహాసభలను జయప్రదం కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్.వీరయ్య, కళ్యాణం వెంకటేశ్వరరావు, ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీకాంత్, రాష్ట్ర నాయకులు వై.విక్రమ్, టి.విష్ణు, జె.ఉపేందర్, కల్లూరి మల్లేశం, రవీందర్‌రెడ్డి, పాపారామచందర్, అజయ్‌బాబు పాల్గొన్నారు.






## ఫిర్యాదులపై వారం రోజుల్లో సమస్యల పరిష్కారానికి కృషి

**-మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి**

కార్పొరేషన్, నవంబర్ 7 ప్రభాతవార్త: ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో గ సమస్యలపై మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి సోమవారం ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలో ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని డివిజన్లలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడం కోసం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంకు మంచి స్పదన వచ్చింది. ఈ కార్యక్రమంలో ఎనిమిది మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను కమిషనర్‌కు తెలియజేశారు. కమిషనర్ మాట్లాడుతూ కార్పొరేషన్ సమస్యలపై ఫిర్యాదులు వేస్తే ఏడు రోజుల్లో పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ మల్లీశ్వరి, ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం, రెవెన్యూ, జనన, మరణ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రభాతవార్త నవంబర్ 7, ఖమ్మం:



గత 15 సంవత్సరాలుగా మెకానిక్ వృత్తిలో కొనసాగుతున్న చిన్నబోయిన నరేష్ అక్టోబర్ 15న రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయాలై బ్రెయిన్ ఆపరేషన్ చేయించుకొని ఆరు నెలలుగా విశ్రాంతి తీసుకుంటున్నారు. బ్రెయిన్ ఆపరేషన్‌కు నరేష్‌కు దాదాపు రూ. 3లక్షల వరకు ఖర్చు అయ్యాయి. ఖమ్మం కార్పొరేషన్ టూవీలర్స్ యూనియన్ నుండి జిల్లా అధ్యక్షులు వంగాల కొండలరావు సోమవారం నరేష్ కుటుంబాన్ని పరామర్శించి, రూ. 50వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ యూనియన్‌లో రూ.100తో సభ్యత్వం కిగిన మెకానిక్‌లకు యూనియన్ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, మురళి, శ్రీను, బ్రహ్మం, శేషు అలీ, గంగరాజు, హరి, వెంకట్, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాలలో పోటెత్తిన భక్తులు

పినపాక ప్రభాతవార్త: మండల వ్యాప్తంగా కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని భక్తులు సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో శివునికి దీపారాధన చేస్తూ అభిషేకాలు నిర్వహించారు. సోమవారం పౌర్ణమి సమీపించడంతో ఉదయం నుంచే భక్తులు పవిత్ర



గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి మండలంలోని ప్రసిద్ధ చారిత్రాత్మక దేవాలయాలు అయినా చింతల బయ్యారం సీతంపేట, దుగినేపల్లి శివాలయాలకు చేరుకొని శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శివాలయాల వద్ద సాయంత్రం ఆరు గంటల నుండి మహిళలు దీపాలు వెలిగించారు. ఓం నమో శివాయ నామస్మరణంతో శివాలయాలు మారుమోగాయి. శివ మాల ధరించిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి భజన కార్యక్రమాలు చేపట్టారు. ఆయా ఆలయాల కమిటీ సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.



## గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శన

కార్పొరేషన్, నవంబర్7 ప్రభాతవార్త: తెలంగాణ పబ్లికేషన్ పెవిలియన్ గ్రౌండ్ వద్దగల జిల్లా కేంద్ర గ్రంథాలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పుస్తక ప్రదర్శన కార్యమాన్ని గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరి ఉమామహేశ్వరరావు, డిగ్రీ మహిళా కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకురాలు పోట్ల కృష్ణవేణి, తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ జువ్వాడి మర్థియానాలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ పబ్లిషింగ్ మేనేజర్ రేగళ్ళ వీరబాబు మాట్లాడుతూ.. చరిత్ర, విద్య, వ్యక్తిత్వ వికాసం, బాలల సాహిత్యం, డిక్షనరీ బుక్స్, నవలలు, ఆరోగ్యం, జీవిత చరిత్ర, జర్నలిజం బుక్స్‌తో పాటు పోటీ పరీక్షల పుస్తకాలు ప్రత్యేకమైన డిస్కౌంట్‌తో లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సెక్రటరీ ఎ.మంజువాణి, గ్రంథాలయ సిబ్బంది ఎ. కనకవెల్లి, భాస్కర్‌రావు, వి. అఖిల్, నుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ప్లేస్‌మెంట్ సాధించడమే లక్ష్యం

**హనీవెల్ కంపెనీ శిక్షణా కార్యక్రమంలో గుండాల కృష్ణ**

ఖమ్మం విద్యావిభాగం, నవంబర్ 7,, ప్రభాతవార్త : తమ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యనభ్యసిస్తున్న ప్రతీ విద్యార్థి ప్లేస్‌మెంట్ సాధించటమే తమ లక్ష్యమని, దీనిలో భాగంగా పలు కంపెనీలతో వివిధ అంశాలలో శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఎస్‌బిఐటీ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. తమిళనాడు ఐసీటీ అకాడమీ సౌజన్యంతో హనీవెల్ కంపెనీ 15రోజుల పాటు ఎస్‌బిఐటీ కళాశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ యూత్ ఎంపవర్మెంట్ అనే కార్యక్రమాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఇటువంటి శిక్షణా కార్యక్రమాల వల్లనే గత విద్యా సంవత్సరంలో రికార్డు స్థాయిలో 270కి పైగా ప్లేస్‌మెంట్‌లు సాధించినట్లు తెలిపారు. తమిళనాడుకు చెందిన ఐసీటీ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుని ఇటువంటి కార్యక్రమాలు ప్రారంభించింది మొట్టమొదటి తమ కళాశాలేనని పేర్కొన్నారు. విద్యార్థులు వారి వ్యక్తిగత సబ్జెక్టులను పూర్తి చేస్తూనే ఇటువంటి కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని సూచించారు. తద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.



అనంతరం ఐసీటీ అకాడమీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎన్ అమర్నాద్ మాట్లాడుతూ.... క్లౌడ్ కంప్యూటింగ్ (ఎడబ్ల్యుఎస్)పై మాట్లాడారు. దీనిపై 15రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం వినియోగం చుకోవాలని సూచించారు. అనంతరం ఇచ్చే సర్టిఫికెట్‌తో ప్రపంచంలో ఎక్కడైనా ప్లేస్‌మెంట్ సాధించేందుకు ఉపయోగంగా ఉంటుందన్నారు. విద్యార్థులు ప్రతీరోజు విధిగా హాజరై ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం హనివెల్, ఎస్‌బిఐటీ కళాశాల నడుమ కుదిరిన ఎంవోయు పత్రాన్ని కృష్ణకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఐసీటీ అకాడమి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల బాధ్యులు బి గోపాల్, ఎస్‌బిఐటీ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి ధాత్రీ, ప్రిన్సిపాల్ డా॥ జి రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాసరావు, ఐసీటీ అకాడమీ రిలేషన్‌షిప్ మేనేజర్ ఎస్‌కె గౌస్‌పాషా, ఎడబ్ల్యుఎస్ ట్రైనర్ బాబాజాన్, సాయిరాం, సీఎస్‌ఈహెచ్‌వోడి నూనె శ్రీనివాసరావు, టీపీవోఎస్ నవిత తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణిలో సీవీరామన్ జన్మదిన వేడుకలు

ఖమ్మం విద్యావిభాగం, నవంబర్ 7, ప్రభాతవార్త : సీవీరామన్ జయంతి వేడుకలను ఖమ్మం త్రివేణి పాఠశాల డైరెక్టర్ డా॥ గొల్లపూడి వీరేంద్రచౌదరి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాలన రాజేంద్రప్రసాద్, సీవీరామన్ చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... రామన్ తన చిన్నతనం నుంచే విజ్ఞాన శాస్త్ర విషయాల పట్ల అమితమైన ఆసక్తిని కనబర్చేవారని, 12వ సంవత్సరంలోనే మెట్రిక్యులేషన్ పూర్తి చేసి ఫిజిక్స్ గోల్డ్ మెడల్ సాధించినట్లు వివరించారు. 1930లో నోబుల్ బహుమతి 1954లో భారతప్రభుత్వం భారతరత్నం



పురస్కారంతో సత్కరించినట్లు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి, కృష్ణవేణి పాఠశాలల అధిపతి వై వెంకటేశ్వరరావు, సీఆర్‌వో మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, క్యాంపస్ ఇన్‌చార్జ్ చార్లెస్, అకాడమిక్ ఇన్‌చార్జి ముస్తాఫా, ఐఐటీ అకాడమిక్ ఇన్‌చార్జి అశోక్, ట్రాన్స్ పోర్ట్ ఇన్‌చార్జి సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఈ నెల 12 జాతీయ లోక్ అదాలత్

**మణుగూరు కోర్టు**

**మెజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు**



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్7:

మణుగూరు ప్రథమ శ్రేణి కోర్టు ఆవరణలో ఈ నెల 12 నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మణుగూరు ప్రథమ శ్రేణి జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు కోర్టు ఆవరణలో బార్ అసోషియేషన్ న్యాయవాదులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పోలీసులు నమోదు చేసిన రాజీ పడదగిన కేసుల్లోకి కక్షిదారులు స్నేహపూర్వక వాతావరణంలో రాజీ కుదుర్చుకుని కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రైవేటు కేసులైన మనోవర్తి, గృహహింస, చెక్ బౌన్స్ కేసుల్లోని కక్షిదారులు సైతం రాజీ కుదుర్చుకుని కేసులు పరిష్కరించుకోవాలన్నారు. ఇందుకు కక్షిదారులకు న్యాయవాదులు పూర్తిగా సహకరించాలన్నారు. రాజీ పడాలనుకున్న కక్షిదారులు ఆయా పోలీసు స్టేషన్ల అధికారులు, వారి న్యాయవాదులను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో బార్ అసోషియేషన్ అధ్యక్షులు కూర్మ విజయరావు, న్యాయవాదులు కందిమళ్ల నర్సింహారావు, రాంమ్మోహన్‌రావు, చొక్కయ్య, నగేష్, భాస్కర్, శైలజా, కవిత, సంధ్య, సరస్వతి, వాసవి, లావణ్య, సర్వేశ్వరరావు, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు డీటీ వ్యాక్సిన్

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్7:



మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో గల స్కూల్ పిల్లలకు డీటీ వ్యాక్సిన్ వేశారు. ధనుర్వాతం, కోరింతదగ్గు రాకుండా డీటీ వ్యాక్సిన్ ఇవ్వడం జరిగిందని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో దయామని, రాంప్రసాద్, నాగజ్యోతి, జ్యోతి, ప్రభావతి, కృష్ణవేణి, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## వ్య.కా.స అధ్యక్ష, కార్యదర్శులుగా బొల్లం రాజు, పిట్టల నాగమణి

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్7:




మణుగూరు మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా బొల్లం రాజు, పిట్టల నాగమణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మణుగూరు సీపీఎం కార్యాలయం శ్రామిక భవన్‌లో సోమవారం జరిగిన మండల మహాసభలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. 18 మందితో మండల మహాసభ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న మణుగూరు ప్రాంతంలో వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల కొరకు సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.

## తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

**పినపాకలో ఎమ్మెల్యే రేగా చేసిన**

**అభివృద్ధి ఎంతో చెప్పాలి**

**బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార**

**ప్రతినిధి ఈసాల వెంకటేశ్వర్లు**



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్7:

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమే అని, కేసీఆర్, కేటీఆర్‌ల వద్ద మెప్పు పొందడం కోసం స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు బీజేపీ పార్టీని విమర్శించడం మానుకోవాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఈసాల వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం స్థానిక బీజేపీ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలవడంతో పతనం ప్రారంభమైందని ఎమ్మెల్యే రేగా కాంతారావు అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మేము భాతరమాతాకు గులాంలం మీరు ఎవరికి గులాంలో చెప్పాలన్నారు. మీరు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గ అభివృద్ధి కోసమే టీఆర్ఎస్ పార్టీలోకి చేరినట్లు చెప్పారు. ఈ నియోజకవర్గాన్ని ఎంత వరకు అభివృద్ధి చేశారో ప్రజలకు చెప్పాలన్నారు. బీజేపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పున్న బిక్షపతి, రాష్ట్ర నాయకులు మేర్గ రవీంద్రనాథ్, పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్, నారాయణమూర్తిలు పాల్గొన్నారు.

## నిరుపేదలందరికి డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలి

**వ్య.కా.స జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్7:

నిరుపేదలందరికి ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం స్థానిక సీపీఎం కార్యాలయం శ్రామిక భవన్ నందు నిర్వహించిన మండల మహా సభలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర ధరలు పెరుగుతున్న వ్యవసాయ కార్మిక సంఘాల చట్టాలను సవరించకపోవడం దారుణమన్నారు. ఈ నెల 21, 22 తేదీల్లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహా సభలు దుమ్ముగూడెం మండలంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి కొడిశాల రాములు, నెల్లూరి నాగేశ్వరరావు, కుంజా కృష్ణకుమారి, ఉప్పుతల నర్సింహారావు, టీవీఎంవీ ప్రసాద్, లెనిన్ బాబు, బొల్లం రాజు, పిట్టల నాగమణి, తోట పద్మ, వైనాల నాగలక్ష్మి, పల్లపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్సాహంగా హాకీ పోటీలు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్7:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియం నందు డబ్ల్యూపీఎస్అండ్‌జీఏ ఆధ్వర్యంలో సోమవారం మణుగూరు, ఇల్లందు ఏరియాల సింగరేణి ఉద్యోగులకు ఉత్సాహ భరిత వాతావరణంలో హాకీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. సింగరేణి ఉద్యోగులు ఉన్నత శ్రేణి క్రీడాకారులుగా ఎదగాలన్నారు. ప్రతి ఒక్కరు అద్భుతమైన క్రీడా నైపుణ్యత ప్రదర్శిస్తూ కోల్ ఇండియా స్థాయిలో కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, డీజీఎం(పర్సనల్) సలగల రమేష్, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, వెల్ఫేర్ ఆఫీసర్ నరేష్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ జాన్‌వెస్లీ తదితరులు పాల్గొన్నారు.



## రౌడీ షీటర్లపై ఉక్కు పాదం

**రౌడీ షీటర్లు సత్ప్రవర్తన**

**కలిగి ఉండాలి**

**నేరాలకు పాల్పడినా,**

**ప్రోత్సహించినా కఠిన చర్యలు**

**మణుగూరు డీఎస్పీ ఎస్వీ**

**రాఘవేంద్రరావు**



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్7:

జిల్లాలో పోలీసు శాఖ రౌడీ షీటర్లపై ఉక్కు పాదం మోపుతుంది. అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్ల కదలికలపై గట్టి నిఘా పెట్టింది. రాత్రి వేళ పెట్రో, బ్లూకోల్ట్స్, పోలీసులు రౌషీ షీటర్లు నివసించే ప్రాంతాల్లో నిఘా పెట్టింది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి ఆదేశాల మేరకు మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాంఘవేద్రరావు సోమవారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో మణుగూరు సబ్ డివిజన్‌లోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీ షీటర్లు నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అసాంఘీక కార్యకలాపాలు నిర్వహించేవారిపై గట్టి నిఘా ఉంటుందని, ప్రతి ఒక రౌడీ షీటర్ సత్ప్రవర్తన కలిగి ఉండాలని, నేర సంబంధిత కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా తమ భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. రోజువారి పనులు ముగించుకున్న తర్వాత నేరుగా ఇంటికి చేరుకోవాలని అనవసరంగా రోడ్లపై తిరగవద్దన్నారు. ఎవరినైనా ఇబ్బందులు పెట్టినట్లు ఫిర్యాదులు అందితే చర్యలు తీవ్రంగా ఉంటాయని అన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై పోలీసుల నిఘా ఉందన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. స్థానికులు కూడా పోలీసులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తారని, శాంతి భద్రతకు విఘాతం కలిగించే రౌడీ షీటర్లపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, అశ్వాపురం, ఏడూళ్లబయ్యారం సీఐలు ముత్యం రమేష్, బి.రాజగోపాల్, శ్రీనివాస్.జి, ఆయా పోలీసు స్టేషన్ల ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి..పట్టణంతోపాటు మండలంలోని శివాలయాలన్ని శివనామ స్మరణలతో మార్మోగిపోయియి. తెల్లవారు జామమునే భక్తులు





ఆలయాలకు చేరుకుని ప్రత్యేక అభిషేకాలు, అర్చనలను నిర్వహించి ఒత్తులను వెలిగించి తమ మొక్కులను తీర్చుకున్నారు. వివిధ ఆలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజాకార్యక్రమాల్లో భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజల్లో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. కార్తీక మాసమంటేనే శివునికి ప్రత్యేక పూజలను చేయడంతో పాటు ఉపవాస దీక్షలు చేస్తూ ముఖ్యంగా మహిళలు ప్రత్యేకంగా అభిషేకాలు, అర్చనలను, పూజలను నిర్వహిస్తుంటారు. ఇక కార్తీక పౌర్ణమి మంగళవారం కావడం అందులోను మధ్యాహ్నాం నుంచి చంద్రగ్రహణం ఉండటంతో సోమవారం రోజునే భక్తులు ఆలయాలకు చేరుకుని దీపాలను వెలిగించారు. పట్టణంలోని హరిహర క్షేత్రంలో నిర్వహించిన సహస్ర దీపోత్సవం కార్యక్రమంతో ఆలయం భక్తజన సంద్రోహంతో నిండిపోయింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దీపాల కాంతులతో ఆలయం ఎంతో శోభను సంతరించుకుంది.



# భవన నిర్మాణరంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**ల్లెందు టౌన్, ప్రభాతవార్త:** భవన నిర్మాణరంగ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని భవన నిర్మాణరంగ, ఇతర నిర్మాణ రంగ కార్మికుల అనుబంధ సిఐటీయూ మండల అధ్యక్షులు తాళ్లూరి కృష్ణ, యూనియన్ నాయకులు అబ్దుల్ నభి, కూకట్ల శంకర్ అన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక బిల్డింగ్ వర్కర్స్ అడ్డావద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై మహబూబాబాద్‌లో జరుగుతున్న మహాసభల్లో చర్చించి ప్రణాళికలను రూపొందించనున్నట్లు తెలిపారు. భవన నిర్మాణరంగ కార్మికుల సంక్షేమం కోసం పోరాటాల ఫలితంగా వెల్ఫేర్




బోర్డును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కానీ ఈ ప్రభుత్వం కార్మికుల వెల్ఫేర్ ఫండ్‌ను దారిమళ్లించి వాడుకుంటుందని అన్నారు. వెంటనే ప్రభుత్వం వాడుకున్న సొమ్మును వెంటనే వెల్ఫేర్ అసోసియేషన్‌కు మళ్లించాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్‌లో ఫండ్‌లేకపోవడంతో కార్మికులకు ప్రమాదం జరిగినా, వారి కూతుళ్లకు వివాహాలు జరిగినా అందాల్సిన సొమ్ము అందడం లేదని ఫలితంగా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అంతే కాకుండా 57 సంవత్సరాలు నిండిన కార్మికులకు ఫించన్, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు తదితర సంక్షేమ పథకాలను అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సంఘం ఆధ్వర్యంలో దశలవారీ ఆందోళనలు తప్పవన్నారు. మహబూబాబాద్‌లో జరిగే మహాసభల్లో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. మహమూద్, లక్ష్మణ్‌పాషా, రమేష్, రాజు, మంగమ్మ, మహబూబ్, మహేశ్, కోటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా పోటీల నిర్వహణ



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణిలో ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఇల్లెందు ఏరియా జీఎం ఎం.షాలేమురాజు ఆదేశంతో సోమవారం 87వ వారం కార్యక్రమం నిర్వహించారు. సింగరేణి పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించినట్లు ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు బొద్దుల శ్రీనివాస్ తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జీఎం కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమంలో జీఎం చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ క్రీడా పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు వీరభద్రయ్య, సురేష్‌బాబులు వ్యవహరించారు.

## ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు వ్యాక్సిన్

**టేకులపల్లి (ఇల్లెందు), ప్రభాతవార్త :** టేకులపల్లి మండలం గంగారం పంచాయతీ పరిధిలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సోమవారం టిడి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. హెల్త్ సూపర్‌వైజర్ పోరండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ వ్యాక్సిన్‌ను ఐదు నుంచి పదో తరగతి విద్యార్థులకు మాత్రమే వేస్తారని, ధనుర్వాతం, డిప్తీరియా వ్యాధులు రాకుండా ఉండాలంటే ఈ వ్యాక్సిన్ వేయించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వాల్య, పీఎస్ హెచ్ఎం రామనాథం, ఉపాధ్యాయులు బాలు, రాంబాబు, కృష్ణ, సంపత్‌కుమార్, సమ్మక్క, రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్స మానస, అరుణ, దేవి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై కళాజాత



**ఇల్లెందు, ప్రభాతవార్త :** తెలంగాణ సాంస్కృతిక సారది కళాకారులు ఇల్లెందు మండల పరిధిలోని రేపల్లెవాడ, సట్‌పేట్ బస్తీ పంచాయతీల్లోని పలు గ్రామాల్లో సోమవారం ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశంతో పారిశుద్యంపై, తడిచెత్త, పొడిచెత్తపై వివరించారు. ఈ సందర్భంగా రేపల్లెవాడ సర్పంచి కౌసల్య సట్‌పెట్ బస్తి సర్పంచి రవినాయక్‌లు పాల్గొని మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులందరికీ ప్రభుత్వ పథకాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. నూతనంగా వచ్చిన ఆసరా పించన్లతో పాటు గ్రామాభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మోహన్, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ధనలక్ష్మి, కాంపల్లి బాలు, అర్జునరావు, కొండ సారంగపాణి, గుగులోత్ నీల, పి.అశ్వని తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లెందు వార్త

## ప్రభుత్వ పథకాలను పరిశీలించిన ఎంపీడీవో



**టేకులపల్లి (ఇల్లెందు), ప్రభాతవార్త :** టేకులపల్లి మండలం కుంటల్ల, సుకాల్‌బోడు పంచాయతీల్లో జరుగుతున్న ప్రభుత్వ పథకాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి దుద్దుకూరి బాలరాజు సోమవారం పరిశీలించారు. కుంటల్ల పంచాయతీలో ఏర్పాటు చేసిన నర్సరీ, ఇంకుడు గుంతలను, మరుగుదొడ్లను పరిశీలించారు. ఉపాధి హామీ పనులకు కనీసం ప్రతి గ్రామ పంచాయతీ నుంచి 20 మంది కూలీలకు తగ్గకుండా హాజరు కావాలని తెలిపారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడారు. సుకాల్‌బోడు గ్రామ పంచాయతీలో బృహత్ పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీవో కాలంగి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు రాము, కార్తీక్, క్షేత్ర సహాయకులు రతన్‌లాల్ పాల్గొన్నారు.

## భాజపా పునాది లేని కుటుంబ పార్టీకాదు

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ పునాది లేని కుటుంబ పార్టీ కాదని ఒక సిద్ధాంతం, నిబద్ధతగల జాతీయ పార్టీ అని భాజపా జిల్లా అధికార ప్రతినిధి రాంచందర్‌నాయక్ అన్నారు. మునుగోడు ఎన్నికల్లో ఓడిపోయినంత మాత్రాన భాజపాకు ఎదురయ్యే సమస్యలు ఏమీ లేవని నేటి ఓటమే రేపటి విజయానికి నాంది అని స్పష్టం చేశారు. . తెరాసకు ఓటు వేయకపోతే ఫించన్లు కట్ చేస్తామని ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను రాకుండా చేస్తామని ఓట్లు వేయించుకున్నారే తప్ప ప్రజలు మనస్ఫూర్తిగా తెరాసకు ఓటు వేయలేదని అన్నారు. జీహెచ్ఎంసీ, దుబ్బాక, హుజురాబాద్ ఎన్నికల్లో భాజపా గెలుపుతో తెరాసకు భయంపట్టుకుందని అందుకే మునుగోడు ఎన్నికల్లో డబ్బు, మద్యంను ఎరులుగా పారించి గెలుపొందారని అన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎంఐఎం, మునుగోడు ఎన్నికల్లో కమ్యూనిస్టుల సహకారంతో మాత్రమే తెరాస గెలుపొందింది తప్ప స్వయంగా గెలుపొందే సత్తా లేదని అన్నారు. భవిష్యత్తులో భాజపా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మునుగోడు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అప్పుడే ప్రజలు విశ్వసిస్తారని అన్నారు.

## ఆటోమోటార్స్‌వర్కర్స్ యూనియన్ గోడపత్రికల ఆవిష్కరణ



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** ఇఫ్టూ అనుబంధ ఆటోమోటార్స్ వర్కర్స్ యూనియన్ మహాసభలను జయప్రదం చేయాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి తోడేటి నాగేశ్వర్‌రావు, కె.సారంగపాణి పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం మహాసభల ప్రచారగోడ పత్రికలను నాయకులు ఆవిష్కరించారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన ఇల్లెందులోని చంద్రకృష్ణమూర్తి(ఎల్లన్న)విజ్ఞాన భవన్‌లో మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ప్రచారంలో బాగంగా పట్టణంలోని ప్రధాన కూడళ్లతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నరాటి వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, గంగారావు కోటయ్య, అక్బర్, సురేశ్; వెంకటేశ్, వాసు, ప్రీను, విజయ్, తోలెం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో కార్తీక పౌర్ణమి శోభ





**దమ్మపేట, నవంబర్ 7 ప్రభాతవార్త:**
మండల కేంద్రం దమ్మపేటలో సోమవారం కార్తీక పౌర్ణమి శోభ సంతరించుకుంది. కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని విజయగణపతి-మర్రిభక్తాంజనేయ స్వామి దేవాలయం, సంతాన వేణుగోపాలస్వామి ఆలయం, శివాలయం, శిరిడిసాయిబాబ దేవాల యం లో తెల్లవారుజామునుండి భక్తులతాకిడి నెలకొంది. తెల్లవారుఝామునుండే మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని దీపారాధనలు చేశారు. దీంతో ఆలయాలు దీపకాంతులతో కార్తీక పౌర్ణమి శోభ సంతరించుకుంది. స్థానిక గాయత్రీ ఆశ్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకులు ప్రేమ్‌సుస్థిర మూర్తీజి ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయం వద్ద భక్తజన సందోహం మధ్య జ్వాలాతోరణ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు.




## ఆత్మీయ సమావేశానికి తరలిరండి

**దమ్మపేట రూరల్ ,నవంబర్ 7 ప్రభాతవార్త :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , వాజేడు లో ఈ నెల 10 వ తేదీన తుమ్మల అభిమానులచే నిర్వహించబోయే ఆత్మీయ సమావేశానికి తుమ్మల అభిమానులు, టిఆర్‌యస్ కార్యకర్తలు భారీగా తరలిరావాలని మండలానికి తుమ్మల అభిమానులు సోమవారం ఓ ప్రకటనలో కోరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల అభివృద్ధి ప్రదాతగా పేరుగాంచిన ఈ మండలానికి చెందిన మాజీ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు 40 వసంతాల రాజకీయ జీవితాన్ని పూర్తి చేసుకున్న శుభసమయంలో వాజేడులో తుమ్మల అభిమానులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని అభిమానులు ఆకాంక్షించారు. ఆ రోజు ఉదయమే తుమ్మల నివాసం నుండి 6 గంటలకు ర్యాలీ గా బయలుదేరి, భద్రాచలంలోని సీతారామ స్వామి వారిని దర్శించి అక్కడి నుండి అభిమానుల సందడితో తుమ్మల ఆత్మీయ సమావేశానికి ర్యాలీతో ముందుకు సాగుతారని , ఈ ర్యాలీలో అభిమానులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో తుమ్మల అభిమానులు పైడి వెంకటేశ్వరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, బొల్లికొండ ప్రభాకరరావు, పైడి సాయి కుమార్, భరత్, రాయల నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

# దేవాలయాలకు పోటెత్తిన భక్తులు

### ఘనంగా కార్తీక సోమవార పూజలు

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**
కార్తీక పౌర్ణమి, కార్తీమమాస సోమవార పర్వదినాలను పురస్కరించుకొని పలువురు భక్తులు మండల వ్యాప్తంగా పూజా



కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ క్రమంలో తెల్లవారుజామున 4గంటల నుండే భక్తులు కార్తీక స్నానాలు ఆలచరించి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, కోనేటి బజార్‌లోని శివాలయం, విఘ్నేశ్వర ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయం,



శిరిడిసాయి బాబ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి దీపారాధన కార్యక్రమాలను నిర్వహించారు. శివాలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, పలు ద్రవ్యాలతో అభిషేకాలను జరిపారు. అదే విధంగా నాగులచవితి పురస్కరించుకొని పలువురు భక్తులు నాగేంద్రునికి పుట్టలో పాలు పోసి పూజలు చేసి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. కోనేటి బజార్‌లోని శివాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం దేవాలయాల వద్ద పౌర్ణమి పూజలు జరుపుకున్నారు.

### నూతన షెడ్డును ప్రారంభించిన మెచ్చా

**దమ్మపేట, నవంబర్ 7 ప్రభాతవార్త:**
మండలంలో వేంచేసి ఉన్న మల్లేశ్వర స్వామి



దేవాలయంలో సోమవారం కార్తీకమాస పూజలు విశేషంగా జరుగుతున్నాయి. ఆలయంలో నూతనంగా నిర్మించిన షెడ్డును ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ప్రారంభించారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న ఆయన పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, దారా యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో కార్తీక శోభ



**అన్నపురెడ్డిపల్లి, నవంబరు 07, ప్రభాతవార్త**
ప్రముఖ శైవక్షేత్రంగా వెలుగొందుతున్న మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామివారి దేవాలయం సోమవారం శివనామ స్మరణతో మార్మోగింది. కార్తీక సోమవారం అందునా పౌర్ణమి ఘడియలు ఉండటంతో ఆలయంలో భక్తులు పోటెత్తారు. తెల్లవారు జామునుండే భక్తులు ప్రత్యేక అభిషేకాలు, పూజలలో పాల్గొన్నారు. పలువురు ప్రముఖులు, శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన జ్వాలా తోరణం, దీపోత్సవం ఆకర్షణగా నిలిచాయి. ఆలయ పండితులు సత్యనారాయణ శర్మ కార్తీక పౌర్ణమివిశిష్టతను తెలుపుతూ శివ, కేశవులకు అత్యంత ప్రీతి కరమైన ఈ కార్తీక మాసంలో పౌర్ణమి రోజున శ్రీ మహావిష్ణువు మత్స్య అవతారం దాల్చారని, ఇక శివుడు త్రిపురాసురుడు అనే రాక్షసుడిని సంహరించి త్రిపురారిగా పూజలు అందుకున్నాడని, త్రిపుర సంహారం ఆనందంలో దేవతలందరూ దివి నుండి దిగి వచ్చి దీపాలు వెలిగించి పండుగ చేసుకున్నారని, ఈ రోజున దీపాలను వెలిగించి పూజలు చేయటం వల్ల వెయ్యి యుగాలలోచేసిన పాపాలు తొలగుతాయని తెలియజేశారు.

## కర్మాగార మేనేజర్‌లకు సన్మానం



**దమ్మపేట/అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**
అశ్వారావుపేట, అప్పారావుపేట పామాయిల్ కర్మాగార మేనేజర్‌లను తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ నాయకులు సోమవారం ఘనంగా సత్కరించారు. దేశంలో ఆయిల్ ఇయర్ 2022-23 సంవత్సరానికి గాను 19.32ఆయిల్ రికవరీ శాతం సాధించినందుకు గాను అప్పారావుపేట ఫ్యాక్టరీ మేనేజర్ కళ్యాన్‌ను, అశ్వారావుపేట కర్మాగార మేనేజర్ బాలకృష్ణలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘ అధ్యక్షులు ఆలపాటి రామచంద్రప్రసాద్, సెక్రటరీ సీతారామస్వామి, స్టేట్ కమిటి సభ్యులు శీమకుర్తి వెంకటేశ్వరావు, అంకత మహేశ్వరావు, గురువారెడ్డి, దారా యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయసాధనే లక్ష్యంగా పనిచేయాలి

**అశ్వారావుపేట టౌన్, నవంబర్ 7 ప్రభాతవార్త:**
అమర వీరుల ఆశయ సాధనే లక్ష్యంగా పనిచేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి ప్రభాకర్ పిలుపునిచ్చారు. ప్రజాపంథా ఆధ్వర్యంలో మండల పరిధిలోని తిరుమలకుంట గ్రామంలో సోమవారం కోర్స పోతప్ప, వెంకప్ప, పుల్లన్న, చలమన్న, బజారీల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభలో ప్రభాకర్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం వేలాది మంది విప్లవకారులు తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారని అన్నారు. అమర వీరుల ఆశయాలను సాదించినప్పుడే మనం వారికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కంగాల కల్లయ్య, వాసం బుచ్చిరాజు, కుర్సం పోతురాజు, మోహన్, వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీల్లో ఏకలవ్య విద్యార్థినిల ప్రతిభ జాతీయ స్థాయికి ఎంపిక



**దమ్మపేట, నవంబర్ 7 ప్రభాతవార్త:**
రాష్ట్రస్థాయిలో జరిగిన ఏకలవ్య పాఠశాలల క్రీడా పోటీల్లో మండల పరిధిలోని గండుగులపల్లి ఏకలవ్య పాఠశాల విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ



కనబర్చారు. మహబూబాబాద్ జిల్లాలో జరిగిన ఈ పోటీలకు పాఠశాల నుండి 60 మంది బాలికలు పాల్గొని సత్తా చాటారు. అండర్17 అథ్లెటిక్స్‌లో కొమరం అఖిల పరుగు పందెంలో 3బంగారు పతకాలు, లాంగ్‌జంప్‌లో కాస్యం సాధించి ఇండివిడ్యువల్ చాంపియన్‌గా నిలిచింది. అదే విధంగా ఆర్చరీ, హాకీ, వాలీ బాల్,



ఫుట్‌బాల్, కబడ్డీలలో మొదటి స్థానాలు సాధించి ఓవర్‌ఆల్ చాంపియన్ షిప్‌ను కూడా గంగుడులపల్లి విద్యార్థినిలు సాధించారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని డిసెంబర్‌లో గుంటూర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు, ఇంటర్ సొసైటీ లీగ్‌లలో పాల్గొనడం జరుగుతుందని ప్రిన్సిపాల్ టి నాగేశ్వరావు తెలిపారు. విజేతలను ప్రిన్సిపాల్‌తో పాటు వైస్ ప్రిన్సిపాల్ హరిత, పిజికల్ డైరెక్టర్ పద్దం ప్రసాద్, పిఇటి రాజకుమారి, రజని తదితరులు అభినందించారు.

## విద్యార్థులకు టీకాలు

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**



నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు టిటి వ్యాక్సిన్‌లను ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి ప్రారంభించారు. పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు టిటి టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్, ఎఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# 13న జరిగే యాదవ వన సమారాధనను జయప్రదం చేయండి



*వైరా,నవంబర్07,ప్రభాతవార్త:*

ఈ నెల13న అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో యాదవ వన సమారాధన కార్యక్రమం చెరుకూరి రామకోటి గార్డెన్స్‌లో ఖమ్మంలో నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమంలో ప్రతి యాదవ కుటుంబం పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకటనర్సయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారి సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు. యాదవ వన సమారాధన కార్యక్రమం ప్రచార నిర్వహణలో భాగంగా వైరాలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఈ వన సమారాధన కార్యక్రమానికి కొన్ని యుగాల చరిత్ర ఉందని, అది కూడా మన యాదవ కులంతోనే ప్రారంభించబడిందని, శ్రీకృష్ణ పరమాత్మ ప్రారంభించిన ఈ వన భోజనాల కార్యక్రమం నాటి నుండి నేటి వరకు సమాజం పాటిస్తుందని, దీనివలన ఐక్యత భావం పెరుగుతుందని, ఎన్నడూ కలవని వారు కూడా ధనిక పేద తేడా లేకుండా సహపంక్తి భోజనం చేయడం జరుగుతుందని, ఉల్లాసంగా, సంతోషంగా గడిపే అవకాశం ఉందని, ఈ వనభోజనాల కార్యనరకమంలో జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చప్పిడి భాస్కర్‌రావు, వాకదాని బాబురావు, వాకదాని వీరభద్రం, బట్టు పెద్ద భద్రయ్య, చిత్తారి నాగేశ్వరరావు, దొంతబోయిన వెంకటనారాయణ, చిత్తారి కృష్ణయ్య, గంగదేవుల నరేష్, వాకదాని నాగేశ్వరరావు, కంపసాటి నాగమణి తదితరులు పాల్గొన్నారు.




## కార్మికులకు సమగ్ర వేతన చట్టం అమలు చేయాలి



*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 7*

వ్యవసాయ కార్మికులకు సమగ్ర వేతన చట్టం అమలు చేయాలని వ్యకాస రాష్ట్ర కమిటి సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. కారేపల్లిలో సోమవారం జరిగిన కార్మిక సంఘం జనరల బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర 5,6,7 తేదీలలో ఖమ్మంలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసబలను జయప్రదం చేయాలన్నారు. డిసెంబర్ 5న ఎస్‌ఆర్ బిజిఎన్ ఆర్ కాలేజిలో జరిగే బహిరంగసబకు కేరళ ముఖ్యమంత్రి హాజరవుతారన్నారు. కూలీలకు కూలిబంధు ,చౌకదుకాణాల ద్వారా నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని పెంచిన గ్యాస్ దరలు తగ్గించటంతోపాటు విద్యా వైద్య రంగాన్ని ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చే విధంగా మహాసభలో తీర్మానాలు చేయనున్నట్లు చెప్పారు. డా ్వక్రా మహిళలకు వడ్డీలేని ఋణాలు,పేదలందరికీ ఇళ్లు ఇంటిస్తలాల సమస్యల సాదనకు ప్రతి ఒక్కరు కలసి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీ మహిళలు, ముఠామేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయ సాధన కోసం ముందుకు నడవాలి



*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్7:*

అమరుల ఆశయ సాధన కోసం ముందుకు నడవాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపందా జిల్లా నాయకులు ఆర్.ముధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆయన సోమవారం స్థానిక ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో అమరవీరుల సంస్మరణ సభలో పాల్గొని మాట్లాడారు. భూమి, భుక్తి, పేద ప్రజల విముక్తి కోసం అనేక మంది పోరాడి జీవితాలు త్యాగం చేశారని, నిరుపేదల కోసం తమ ప్రాణాలనే అర్పించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి గౌస్, రామకృష్ణ, రామారావు, యాకయ్య, సంజీవరెడ్డి, దేవి, రాజేందర్ పాల్గొన్నారు.

## ఎన్‌సిడి మందుల కిట్ పంపిణీ



*కరకగూడెం,ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం కరకగూడెం గ్రామ పంచాయితీ కార్యాలయంలో సోమవారం ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ఎన్‌సిడి మందుల కిట్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమలో స్థానిక ఎంపీపీ రేగా కాళిక ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రజలకు ఎన్‌సిడి మందుల కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ షుగర్, బీపీ, వంటి అసంక్రమిత మరియు దీర్ఘాకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి నాన్ కమ్యూనేబుల్ డిసీజెస్‌కు ఎన్‌సిడి మందులు ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ రవి, ఎంపీడీవో బి శ్రీను, కరకగూడెం బీఆర్‌ఎస్‌పార్టీ మండల అద్యక్షులు రావులసోమయ్య, కార్యదర్శులు, ఎఎన్‌ఎమ్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం ఏర్పాటు చేయాలి

*కరకగూడెం,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని కరకగూడెం టీడీపీ మండల కార్యదర్శి చందా మధు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2010 సంవత్సరంలో ఆధార్ కార్డు జారీ చేసేందుకు ప్రజలకు అందుబాటులో ఉండేవిదంగ కరకగూడెం గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి నూతన ఆధార్‌కార్డులను జారీ చేశారు. ఇప్పుడు వాటిని మళ్లి అప్‌డేట్ చేయాలని అంటున్నారు. మండలంలో మీసేవా కేంద్రం ఉన్నప్పటికీ ఆధార్ అప్‌డేట్ చేసుకునే సౌకర్యం లేక పినపాక మండలానికి వెళ్లి అప్‌డేట్ చేసుకోవడం మండల ప్రజలకు భారంగా మాందని అధికారులు స్పదించి కరకగూడెంలో ఆధార్ అప్‌డేట్ కొరకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు..

## వేద పాఠశాలలో శిష్యులకు దుస్తులు



*వైరా,నవంబర్07,ప్రభాతవార్త:*

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కొణతాలపల్లి సుబ్బారావు మనువడు కవిష్ పుట్టినరోజు సందర్భంగా వైరాలోని వేద పాఠశాల 10 మంది శిష్యులకు దుస్తులు అందించారు. అనంతరం వేద పాఠశాల గురువును ఘనంగా సన్మానించారు. పండితులు వేద మంత్రాలతో ఆశీర్వాదం తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, జిల్లా కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరి మధు, కొణతాలపల్లి సుజిత్, చక్రవర్తి, నంబూరి రామారావు, చింతోజు సీత, హనుమాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డీటీ వ్యాక్సిన్ తప్పక వేయించుకోవాలి



*కామేపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:*

ఆరోగ్యకరమైన, ఆనందకరమైన జీవితానికి ప్రతి ఒక్కరు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రధానోపాధ్యాయులు ఎం.ఉమాశంకర్ కోరారు. వ్యాధి నిరోధక టీకాల పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డీటీ వ్యాక్సిన్ 10వ, తరగతి విద్యార్థులకు సోమవారం వైద్యసిబ్బంది వేయడం జరిగింది. ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వైద్యసేవలను, వ్యాక్సిన్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇవో బి.దూప్‌సింగ్, ఎఎన్ఎంలు ఎస్.రమాదేవి, ఉషారాణి, హెల్త్ అసిస్టెంట్ గోవిందా తిరుమలయ్య, ఉపాధ్యాయులు సుధాకర్, సీతారామరెడ్డి, కృష్ణానాయక్, శంకరయ్య, కుమారి, రమణ, శోభారాణి, ,ఆశా కార్యకర్త పద్మ పాల్గొన్నారు.

## ఆర్థిక విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

*కామేపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:*

విద్యార్థులు ఆర్థిక విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా సహకార బ్యాంక్ మేనేజర్ శ్రీవాణి కోరారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆర్థిక అక్షరాస్యత పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ. సెల్‌ఫోన్ ఇతరత్రా పరికారాల్లో వచ్చే అనుమానస్పద లింక్‌ల పట్ల జాగ్రత్త వహించాలని, అనుమానస్పద లింక్‌లను క్లిక్ చేయడం ద్వారా బ్యాంకు అకౌంట్లు ఖాళీ అవుతాయని అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అనంతరం నేడు ప్రపంచం అంతా ఆర్థికంతో ముడిపడి ఉన్నందున ఆర్థిక లావాదేవీల పట్ల జాగ్రత్తగా ఉండాలని, అనుమానస్పద లింక్‌ల జోలికి వెళ్ళి ఆర్థికంగా నష్టపోవద్దని ప్రధానోపాధ్యాయులు ఎం.ఉమాశంకర్ కోరారు. అనంతరం బుర్రకథ ద్వారా ఆర్థిక పరమైన విషయాల పట్ల అవగాహన కల్పించారు.

## నిట్‌కు ఎంపికైన కారేపల్లి మండల విద్యార్థి

*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 7*



తెలంగాణ మోడల్ పాఠశాలలో ఇంటర్మీడియట చదివిన సయ్యద్ అజీద్‌పాషా నిట్ ఇంజనీరింగ్ ప్రవేశంలో సీటు సంపాదించాడు సింగరేణి మండలం బాగ్యనగర్‌తండాకు చెందిన సలీమ్‌పాషా, పర్విన్ దంపతుల కుమారుడైన అజీద్‌పాషా జెసిఇ మెయిన్‌తో 93శాతం పర్సంటేజ్ సాధించాడు. కారేపల్లిలోని మోడల్ పాఠశాలలో చదివిన ఈ విద్యార్థికి నిట్‌లో సీటు రావడం పట్ల ప్రిన్సిపాల్ అక్తర్, అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలిపారు.

## దివ్యాంగురాలికి ట్రై సైకిల్ వితరణ



*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 7*

సింగరేణి మండలం విశ్వనాధపల్లికి చెందిన దివ్యాంగురాలు బానోతు భద్రమ్మకు జిల్లా తెరాస అధ్యక్షులు , ఎంఎల్‌సి తాతా మదుసూదన్ సోమవారం బ్యాటరీ ఆపరేటెడ ట్రై సైకిల్‌ను వితరణగా అందజేసారు. తెరాస నాయకులు ముత్యాల వెంకట అప్పారావు బాధితురాలి సమస్యను ఎంఎల్‌సి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన ట్రై సైకిల్‌ను అందజేసారు. ఈ కార్యక్రమంలో అశ్వని కుమార , ఉద్యమకారులు సుబ్బారావు, పాల్గొన్నారు

# నీలాద్రీశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సండ్ర దంపతులు

## కార్తీక దీపాలు వెలిగించి శివనామస్మరణలతో ప్రత్యేక పూజలు





*పెనుబల్లి, నవంబర్ 07, ప్రభాతవార్త*

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని పెనుబల్లి మండలం నీలాద్రినందు నీలాద్రీశ్వరస్వామి వారిని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య దంపతులు సోమవారం దర్శించుకున్నారు. పాలు, తేనెతో రుద్రాభిషేకం చేసి, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన ఎమ్మెల్యే సండ్ర దంపతులకు ఆలయ కమిటీ వారు మేళతాళాలతో, పూర్ణకుంభంతో ఎదురేగి ఘన స్వాగతం పలికారు. కార్తీక దీపాలను వెలిగించి నీలాద్రీశ్వర స్వామివారిని శివనామస్మరణ చేసుకున్నారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన కార్తీక మాసం సందర్భంగా ప్రాచీన ప్రాముఖ్యత కలిగిన నీలాద్రీశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు ఎమ్మెల్యే సండ్ర తెలిపారు. అనంతరం కార్తీక మాసం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు నీలాద్రీశ్వరస్వామి వారిని దర్శించుకోవడానికి వస్తున్నందున ఆలయ కమిటి సభ్యులకు, భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను చేయాలని పలు సూచనలు చేశారు. దేవాలయ అభివృద్ధికి తోట్పాటుగా ఉంటామని ఇప్పటికే ప్రాకార మండపం, కళాతోరణం, అదనపు గదులు నిర్మాణాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే సండ్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, టీఆర్ఎస్ నాయకులు చెక్కిలాల మోహన్‌రావు, లక్కినేని వినీల్‌బాబు, నీలాద్రి ఆలయచైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, చెక్కిలాల లక్ష్మణ్‌రావు, నీలాద్రి బాబు, చింతనిప్పు సత్యనారాయన, నాగదాసు, చీకటి రామారావు, టి.వి. రామారావు, మారేశ్వరరావు, మందడపు అశోక్‌కుమార్, కనగాల సురేష్, ఆలయ ఈఓ పివి. రమణ తదితరులు పాల్గొన్నారు.




## ఫోటోట్రేడ్ ఎక్స్పో పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎంపిపి, ఎంపిడివో



*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 7*

ఫోటోటెక్, తెలంగాణ ఫోటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్ల అసోసియేషన్ ఆద్వర్యంలో ఈనెల 18,19, 20 తేదీలలో హైదరాబాద్‌లో నిర్వహించే ఫొటో ట్రేడ్ ఎక్స్పో వాల్ పోస్టర్లను తల్లాడ మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియషన్ ఆధ్వర్యంలో సోమవారం తల్లాడ మండల పరిషత కార్యాలయంలో ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, ఎంపిడివో బి రవీంద్రారెడ్డిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరక్టర్ గోవిందు శ్రీనివాసరావు, జీవిఆర , కేతినేని చలపతిరావు, తల్లాడ మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు గురజాల నారాయణరావు, గుమ్మా నరేష్, షేక్ ఆసిఫ్, ఓంకార్, జి ప్రశాంత్ పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాలు-పిల్లలకు రక్షణ కవచాలు

*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 7*

ఈనెల 7 నుండి 15వరకు తల్లాడ మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రవేటు పాఠశాలల్లోని 10 నుండి 16 సంవత్సరాల వయసుగల విద్యార్థులకు టిడి వ్యాక్సినేషన్ (ధనుర్వాతం, కంఠసర్పి) కార్యక్రమం మండల వైద్యాధికారి డాక్టర్ వి నవ్యకాంత్ ఆద్వర్యంలో సోమవారం ప్రారంభించారు. ఇటీవల కాలంలో యువజనులలో డిప్తీరియా వ్యాధి ఎక్కువగా వస్తున్నందున దనుర్వాతం, కంఠసర్పి వ్యాధులను పూర్తిగా నియంత్రించుటకుగాను ఈ టిడి వ్యాక్సినేషన్ కార్యక్రమం జరుగుతోందని చెప్పారు. విద్యార్థులు, తల్లిదండ్రులు తమ బాద్యతగా బావించి 10 నుండి 16 సంత్సరాల లోపు పిల్లలకు ఈ వ్యాక్సినేషన్ వేయించాలని కోరారు. ఒక్క పిల్లవాడు కూడా ఈ వ్యాధుల బారిన పడి మరణించకుండా ఉండేందుకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం ప్రారంభించబడినదని చెప్పారు



10,11,15,17,18 తేదీలలో ఈ వ్యాక్సిన్ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎండివో రవీంద్రారెడ్డి, ఎంఇఓ దామోదర ప్రసాద్, సిహెచ్ఓ భాస్కర్. హెల్త్ సూపర్వైజర్లు పెద్ద పుల్లయ్య, అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్తీకమాసంలో అయ్యప్పల ప్రత్యేక పూజలు



*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 7*

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని తల్లాడ మండలంలోని అన్నారుగూడెంలో సోమవారం అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వాములకు ఆ గ్రామానికి చెందిన డీలర్ సూదా రఘు (గురుస్వామి) ఆద్వర్యంలో భిక్షను ఏర్పాటుచేసారు. తొలుత రఘు గురుస్వామి కుటుంబసభ్యులు మండలంలోని లక్ష్మీనగర్ వద్ద ఉన్న ముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వాములకు భిక్ష ఏర్పాటుచేసారు. ప్రజలందరికీ మేలు జరగాలని, పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు చేసారు. గోవిందు సురేష్ స్వామి, తాళ్లూరి నరసింహారావు, కొమరాజుల రాము, స్వాములు ప్రత్యేక గేయాలాపనతో స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణు వినిపించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదివాసీ గిరిజనుల భూములను

### ఆక్రమించిన బినామి వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే సండ్ర



*పెనుబల్లి, నవంబర్ 07, ప్రభాతవార్త*

మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో ఆదివాసీల పోడు భూములను అక్రమంగా ఆక్రమించుకొని బినామీ పేర్లతో ఉమ్మడి వ్యవసాయం చేసుకుంటున్న బినామీ వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని సోమవారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్‌ను కలిసి వివరించారు. సుమారు 9 మంది ఆదివాసీలు పేర అటవీహక్కుల పత్రాలు చేయించుకుని సుమారు 75 మంది పోడు రైతుల భూములను అన్యాక్రాంతం చేసిన వ్యక్తిపై తగిన విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఈ ఆదివాసీలకు అటవీహక్కుల చట్టం ప్రకారం 1980 నుంచి ఉమ్మడి వ్యవసాయం చేస్తున్నటువంటి 72 మంది రైతులకు 74 ఎకరాలకు సంబంధించిన భూమిని సమానంగా పంచి వ్యక్తిగత హక్కు పత్రాలు జారీచేయాలని విజ్ఞప్తి చేశారు. నిరక్షరాస్యులైన ఆదివాసీలను పోడు భూముల విషయంలోనూ రెవిన్యూ భూముల విషయంలోనూ అక్కడ జరిగిన అవకతకవకలను న్యాయం చేయుట కోసం ప్రత్యేకించి కేవలం అక్కడ ఉన్న ఆదివాసీల కోసం మాత్రమే ప్రత్యేక గ్రామసభను తక్షణమే ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కలెక్టర్‌ను కోరారు.

అదేవిధంగా నియోజకవర్గంలోని మండలాల్లోని ఆయా గ్రామాల్లో రెవిన్యూ సంబంధిత సమస్యల గల ప్రజలతో ఎమ్మెల్యే సండ్ర కలెక్టర్‌ను కలిసి పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్యేతో పాటు టీఆర్ఎస్ నాయకులు లక్కినేని వినీల్‌బాబు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్ కలెక్టర్‌ని కలిసిన వారిలో ఉన్నారు.

## మణికంఠ పీఠంలో అయ్యప్పలకు అన్నదానం






*కామేపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త:*

కామేపల్లి అయ్యప్ప భక్తమండలి ఆధ్వర్యంలో 41రోజుల నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగంగా మణికంఠ పీఠం వారు సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తొలుత దీక్షపరులు సాంప్రదాయ బద్ధంగా అయ్యప్ప పడిపూజ,ప్రత్యేక పూజలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఆనందోత్సవాలతో నిర్వహించారు. దీంతో అయ్యప్ప నామస్మరణతో మండల కేంద్రమైన కామేపల్లి మారుమోగిపోయింది. ఈ కార్యక్రమంలో పీఠం గురుస్వామి తంగిళ్ళపల్లి తిరుపతయ్య, కన్నమాల రాంబాబు స్వామి, దుంపటి ఉపేందర్ స్వామి, గుగ్గిళ్ల రవి స్వామి, నవీన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యనారాయణస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే దంపతుల పూజలు



*పెనుబల్లి, నవంబర్ 07, ప్రభాతవార్త*

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని బయ్యన్నగూడెం గ్రామంలో సత్యనారాయణస్వామి దేవాలయంలో సోమవారం నిర్వహించిన సత్యనారాయణస్వామి వ్రత కల్పన కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, వారి సతీమణి సండ్ర మహాలక్ష్మితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో సండ్ర దంపతులు మొక్కను నాటారు.

## అయ్యప్పస్వాములతో సండ్ర పాదయాత్ర



*పెనుబల్లి, నవంబర్ 07, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని పెనుబల్లికి చెందిన అయ్యప్ప భక్తులు సోమవారం పెనుబల్లి నుండి నీలాద్రి దేవాలయం వరకు 20 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించారు. మండల పరిధిలోని భవన్నపాలెం గ్రామం వద్ద సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య వారిని కలుసుకుని వారితో కొంత దూరం పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వారితో ముచ్చటించారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థికసహాయం అందజేత

*గార్ల, నవంబర్6 ప్రభాతవార్త:* మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి బజారుకు చెందిన గౌడకులస్తుడు సింహాద్రి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా గౌడసంఘం, కౌండిన్య మహఋషి, పూర్వవిద్యార్థుల సంఘాలు నిరుపేద మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శి మృతిడిచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా కౌండిన్య మహఋషి సేవాసమితి 18వేలు, కల్లుగీత సంఘం 5వేలు, 10వ తరగతి 1993-94 బ్యాచ్ పూర్వవిద్యార్థులు 6,500 రూపాయలు ఆర్థిక సహాయం అందించి రెక్కాడితేనే డొక్కాడే నిరుపేద కుటుంబానికి బరోసగా నిలిచారు. మానవత్వాన్ని ప్రదర్శించి ఆర్థిక చేయుత అందించడం పట్ల పలువురు అభినందించారు. ఈకార్యక్రమంలో కత్తిరామకృష్ణ, గాజుల గణేష్, మోత్కూరి మనోహర్, తోడేటి శ్రీనివాస్‌గౌడ్, రెడ్డిమల్ల ఉమేష్, గట్టుశంకర్‌కత్తిశివ, బూర్ల రాము, కొత్తకొండ కుమార్, తాళ్ళూరి కొండల్‌రావు, తోడేటిరాము, తదితరులున్నారు.